

ప్రజా
రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -156 పేజీలు - 8 వెల ¯03/- శనివారం12 సెప్టెంబర్ 2026

పాలనలో స్పీడ్ పెరగాల్సిందే..

పైళ్ల జాప్యంపై సీఎం చంద్రబాబు సీరియస్



దస్త్రాల పరిష్కారంలో జాప్యంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం

నెలరోజుల్లో ప్రభుత్వ పైళ్లన్నీ ఆన్‌లైన్‌లోనే నిర్వహించాలని ఆదేశం

సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకోవాలని సీఎస్‌కు సూచన

క్షేత్రస్థాయి పర్యటనలతో ప్రజా సమస్యలు తెలుసుకోవాలని దిశానిర్దేశం



అమరావతి, సెప్టెంబరు 11(రిపబ్లిక్ న్యూస్)

ప్రభుత్వ దస్త్రాల పరిష్కారంలో జాప్యాన్ని ఏమాత్రం సహించేది లేదని, పాలనలో వేగం పెంచాలని సీఎం చంద్రబాబు అధికారులను గట్టిగా హెచ్చరించారు. మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు పైళ్లను వీలైనంత వేగంగా క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. అమరావతిలో జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన పరిపాలనపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సకాలంలో దస్త్రాలను పరిష్కరించకుండా జాప్యం చేస్తున్న కొందరు అధికారుల తీరుపై సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లోపు పైళ్లు క్లియర్ చేసిన వారిని అభినందిస్తూనే, గంటల వ్యవధిలోనే పూర్తి చేసిన వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సమావేశానికి కొందరు ఉన్నతాధికారులు గైర్హాజరు కావడంపై ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. **మిగతా 2లో...**

ఆర్థిక వారధులను నిర్మిస్తున్న భారత్

: బ్రిక్స్ బిజినెస్ ఫోరం సమావేశాల్లో ప్రధాని మోడీ

వికృత రూపాలతో పొటీతత్వంరష్యా అధ్యక్షుడు పుతిన్

స్థానిక కరెన్సీల్లో వాణిజ్యం పెరగాలి : పెజెష్కియాన్



న్యూఢిల్లీ సెప్టెంబరు 11(రిపబ్లిక్ న్యూస్)

: 20వ శతాబ్దం చివరి వరకు అగ్ర స్థానాల్లో వున్న దేశాల స్థానే కొత్తగా ఆవిర్భవిస్తున్న ఆర్థిక వ్యవస్థలు వచ్చి చేరుతున్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ చెప్పారు. ఈ పోటీ ఇప్పుడు వికృత రూపాలను అంటే సైనిక దాడులు, ఆంక్షల బెదరింపులు వంటి రూపాలను సంతరిం చుకుంటోందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ప్రపంచంలో నిర్మాణాత్మకమైన, వ్యవస్థా గతమైన మార్పులకు లోనవుతోందని**మిగతా 2లో...**

'స్థానిక' ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశంలో మాధవ్



గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 11(రిపబ్లిక్ న్యూస్)

సర్వస్పర్శి.. సర్వవ్యాపి నినాదంతో బీజేపీని అన్ని వర్గాలకు, అన్ని ప్రాంతాలకూ చేరువ చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఇప్పటినుంచే క్షేత్రస్థాయిలో పార్టీని సిద్ధం చేయాలని సూచించారు. గుంటూరులో శుక్రవారం జరిగిన బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమికి ఇచ్చిన అపూర్వమైన తీర్పును మరింత బలోపేతం చేసేలా**మిగతా 2లో...**



త్రిప్రయార్ శ్రీరామ స్వామిని దర్శించుకున్న పవన్

అమరావతి, సెప్టెంబరు 11(రిపబ్లిక్ న్యూస్) సుప్రసిద్ధ శ్రీరామ క్షేత్రం, నాలాంబలం యాత్రలో విఖ్యాతిగాంచిన క్షేత్రాల్లో ఒకటిగా పేరు పొందిన కేరళం రాష్ట్రంలోని త్రిప్రయార్ శ్రీ రామస్వామిని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దర్శించుకున్నారు. శుక్రవారం సాయంత్రం దీపారాధన సేవలో పాల్గొన్నారు. ఒక్క రోజు దీపారాధన సేవకు విరాళం అందించి, స్వయంగా దీపాలు వెలిగించి సేవలో పాల్గొన్నారు. ఆలయం ప్రధాన ద్వారం ఎదురుగా శ్రీకృష్ణ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రధాన దీపాల్లో జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆలయ సంప్రదాయాలను అనుసరించి మీనుట్టు, వేదివజిపాడు సేవల్లోనూ పాల్గొన్నారు. ఈ ఆలయానికి సమీపంలో ఆయుర్వేద వైద్యం చేయించుకుంటున్న అయన శుక్రవారం స్వామి సేవలో పాల్గొన్నారు.

ఓ వీరప్పన్.. ఓ రేవంత్!

రేవంత్ సీఎం అవడం.. వీరప్పన్ మంత్రి అయినట్లే: కేటీఆర్

వీరప్పన్ మంత్రి అయితే ఎలా ఉంటుందో, రేవంత్ సీఎం కావడం అలాగే ఉందన్న కేటీఆర్

సీఎం కాకముందు ఆర్టీఐతో బ్లాక్‌మెయిల్ చేసి బతికారని ఆరోపణ

హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములపై సీఎం కన్ను పడిందన్న మాజీ మంత్రి

భూదందాల వల్లే రేవంత్ రాజీనామా చేయాల్సి వస్తుందని జోస్యం

రెండేళ్లలో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్న కేటీఆర్



స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించిన షర్మిల

రఘువీరారెడ్డి చైర్మన్‌గా రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

కమిటీలో రుద్రరాజు, పల్లంరాజు, కృపారాణి, తులసిరెడ్డి తదితర నేతలు

గరిష్ఠ సంఖ్యలో స్థానాలను కైవసం చేసుకునేలా ప్రణాళికలు రచించాలని దిశానిర్దేశం

అమరావతి, సెప్టెంబరు 11(రిపబ్లిక్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉనికిని చాటుకోవడమే లక్ష్యంగా ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పక్కా వ్యూహంతో



అనలాగ్ పన్నీర్‌పై నిషేధం

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..

ప్రజారోగ్యం దృష్ట్యా సర్కార్ కీలక నిర్ణయం

తయారీ, అమ్మకాలపై ఏడాది పాటు నిషేధం విధింపు

సెప్టెంబర్ 10 నుంచి అమల్లోకి వచ్చిన ఉత్తర్వులు



హైదరాబాద్ సెప్టెంబరు 11(రిపబ్లిక్ న్యూస్)

ప్రజారోగ్య పరిరక్షణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 'అనలాగ్' (కృత్రిమ) పన్నీర్‌పై నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిషేధం ఏడాది పాటు అమల్లో ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. పన్నీర్ పేరిట విక్రయిస్తున్న నాణ్యత లేని, కల్తీ ఉత్పత్తుల వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతున్న నేపథ్యంలో ఈ కఠిన చర్యలు చేపట్టింది. **2లో...**

నాణ్యమైన విద్యే లక్ష్యం

: విద్యా వ్యవస్థలో సంస్కరణలపై స్వల్పకాలిక చర్చలో సీఎం రేవంత్ రెడ్డి


'జెన్ ఆల్ఫా, జెన్ బీటా'కు సరిపడా విద్యా విధానం

ప్రపంచంలోనే బెస్ట్ ప్రాక్టీసెస్ ను తీసుకొస్తున్నాం

సలహాలు, సూచనలిస్తే స్వీకరిస్తాం

ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్య

అదే విద్యాశాఖ మంత్రిగా (నా పనితీరుకు నిదర్శనం



హైదరాబాద్ సెప్టెంబరు 11(రిపబ్లిక్ న్యూస్)

జెన్ ఆల్ఫా, జెన్ బీటా తరాలను కూడా దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో సరికొత్త విద్యా విధానాన్ని రూపొంది స్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ వ్యవస్థలోకి ప్రపంచంలోనే బెస్ట్ ప్రాక్టీసెస్ ను తీసుకొస్తున్నామని ఆయన చెప్పారు. శుక్రవారం శాసన సభలో విద్యా వ్యవస్థలో సంస్కరణలపై నిర్వహించిన**మిగతా 2లో...**

ఆర్మీ ఆయుధాల చోరీ నిందితుల అరెస్ట్

ఆగస్ట్ 31న బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లో ఆయుధాల చోరీ

ఆర్మ్స్ ఇన్ ఛార్జ్, అమ్యునేషన్ సెక్షన్ ఇన్ ఛార్జ్ ల సహకారం

28, 29 తేదీల్లో రెక్కీ నిర్వహించిన మల్లేశ్



హైదరాబాద్ సెప్టెంబరు 11(రిపబ్లిక్ న్యూస్)

హైదరాబాద్‌లోని బొల్లారంలో ఉన్న మద్రాస్ రెజిమెంట్ బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లో జరిగిన భారీ ఆయుధాల చోరీ కేసును పోలీసులు, మిలిటరీ అధికారులు అత్యంత సమర్థవంతంగా **మిగతా 2లో...**

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

ఆర్మీ ఆయుధాల చోరీ నిందితుల అరెస్ట్

మొదటిపేజీ తరువాయి



ఛేదించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి మొత్తం నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. చోరీకి గురైన అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలు, మ్యాగజైన్లు, బుల్లెట్లు, బైనాక్యులర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు స్పష్టం చేశారు.ఆగస్టు 31న జరిగిన ఈ ఆయుధాల దొంగతనంలో బెల్ ఆఫ్ ఆర్మ్స్ ఇన్ ఛార్జ్, అమ్యునేషన్ సెక్షన్ ఇన్ ఛార్జ్ సహకారం ఉన్నట్లు విచారణలో తేలింది. మొదట బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లోకి ప్రత్యక్షంగా ప్రవేశ అర్హత ఉన్న 16 మందిపై దృష్టి సారించిన అధికారులు, సుదీర్ఘ సాంకేతిక విచారణ చేపట్టారు. ఈ క్రమంలో హవాల్దార్లు టి.పి.ఎస్. రావు, మల్లేశ్ అలియాస్ రాజుల ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో వారిపై నిఘా పెట్టారు. విచారణ సమయంలో మల్లేశ్ అధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినప్పటికీ, సాంకేతిక ఆధారాలతో నిలదీయడం, అధికారులు అతడి భార్యకు పరిస్థితి వివరించడంతో అసలు నిజం బయటపడింది. భార్య గట్టిగా ప్రశ్నించడంతో మల్లేశ్ ఆయుధాల దొంగతనం ఒప్పుకున్నాడు.

దర్యాప్తు వివరాల ప్రకారం.. నిందితుడు మల్లేశ్ ఆగస్టు 28, 29 తేదీల్లో ఆయుధాగారం వద్ద రెక్కీ నిర్వహించి, రాత్రి వేళల్లో సీసీ కెమెరాలు లేని మార్గాలను గుర్తించాడు. ఆగస్టు 30న కార్గిల్ గేట్ నుంచి లోపలికి వచ్చి పరిస్థితులను గమనించి, 31వ తేదీన పక్కా ప్రణాళికతో ఆయుధాలను చోరీ చేశాడు. ఆర్మీ నుంచి తనను అకారణంగా తొలగించారన్న కోపంతోనే మల్లేశ్ ఈ చర్యకు పాల్పడినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఆయుధాలను చోరీ చేశాక మొదట ఒక చోట పాతిపెట్టి, ఆ తర్వాత మరో ప్రాంతానికి ఎందుకు మార్చాడనే కోణంలో లోతైన విచారణ సాగుతోందని డీజీపీ వివరించారు.

ఈ చోరీకి ఎలాంటి అంతర్జాతీయ ముఠాలతో గానీ, ఉగ్రవాద సంస్థలతో గానీ సంబంధాలు ఉన్నట్లు ఇప్పటివరకు ఆధారాలు లభించలేదని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. దేశ అంతర్గత భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమించే అవకాశం ఉన్న ఈ ప్రమాదకర ఆయుధాల చోరీని సత్వరమే ఛేదించిన మిలిటరీ అధికారులను, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్‌ను, దర్యాప్తు బృందాలను డీజీపీ సీవీ ఆనంద్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

ఆర్థిక వారధులను నిర్మిస్తున్న భారత్

మొదటిపేజీ తరువాయి

పుతిన్ అన్నారు. 20వ శతాబ్దం ద్వితీయా ర్ధంలో ఆర్థిక అభివృద్ధికి అగ్రగామిగా నిలిచిన దేశాల స్థానే క్రమేపీ నూతన అభివృద్ధి చోదక శక్తులు ఆక్రమిస్తున్నాయని పుతిన్ పేర్కొ న్నారు. అయితే ఈ దేశాలు ఇంకా బాగా అభివృద్ధి చెందిన మౌలిక సదుపాయాలను, సాంకేతి కతను, శాస్త్రీయ అవకాశాలను కలిగివు న్నాయనే వాస్తవాన్ని మనం గుర్తిం చాలన్నారు. మానవాళి స్వభావం, ఆర్థిక వ్యవస్థ రెండూ మార్పు చెందుతునే వుంటా యన్నారు. ఈ మార్పుతో పాటూ రష్యాకు చెందిన పశ్చిమ దేశాల పోటీదారులు తమ పూర్వపు పోటీ తత్వాన్ని తిరిగి సముపార్జిం చుకునేందుకు శాయశక్తులా పనిచేస్తున్నారని పుతిన్ పేర్కొన్నారు. అయితే ఈ పోటీతత్వం అనేది చాలాసార్లు వికృత చేష్టలతో ముడిపడి వుంటుందన్నారు. భౌతిక దాడులకు దిగడం, చమురు పైప్‌లైన్లు ధ్వంసం చేయడం, అంతర్జాతీయ రవాణా కారిడార్లను అడ్డుకోవడం,సముద్రపు నౌకలను స్వాధీనం చేసుకోవడం, అక్రమంగా ఇతరత్రా ఆంక్షలు విధించడం వంటి చర్యలకు దిగుతూంటారని అన్నారు.

స్థానిక కరెన్సీల్లో వాణిజ్యం పెరగాలి : పెజెష్కియాన్

అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కేవలం కొన్ని దేశాలపైనే ఆధారపడడం వల్ల ఎదురయ్యే ముప్పులు, ప్రమాదాల గురించి ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రముఖంగా పేర్కొన్నారు. స్థానిక కరెన్సీల్లో బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యం పెరగాలని పిలుపిచ్చారు. ఆర్థిక భద్రతను దేశ, ప్రాంతీయ భద్రత నుండి ఎలా వేరుచేయలేమో తమ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ జరిపిన దాడులు రుజువు చేశాయని అన్నారు. రాజకీయంగా ఒత్తిడి తీసుకురావడానికి ఆర్థిక సాధనాలను ఉపయోగించడం పెరిగిందని అన్నారు. ఈనాడు ప్రపంచం ఎదుర్కొంటున్న ఈ సవాళ్ళకు బ్రిక్స్ దేశాల స్పందన ఎలా వుండబోతోందో చెప్పాలని ఆయన అక్కడ వున్న నేతలను ఉద్దేశించి ప్రశ్నించారు. ఒక ఆర్థిక సాధనంపై లేదా సాంకేతికతపై గుత్తాధిపత్యాన్ని ప్రదర్శించడం ద్వారా ఏ దేశమూ మరో దేశం యొక్క చట్టబద్ధమైన వాణిజ్యాన్ని దెబ్బతీయలేని వాతావరణాన్ని బ్రిక్స్ సృష్టించాలని ఆయన కోరారు. ఇందుకు గానూ గ్లోబల్ సౌత్ దేశాల ఆర్థిక వ్యవస్థలు ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునేలా వాటి అంతర్గత బలాన్ని పరిపుష్టం చేయాలన్నారు. ఆర్థికంగా ఎలాంటి దెబ్బలు తగిలినా, సంక్షోభాలు ఎదురైనా వాటిని దీటుగా ఎదుర్కొనేందుకు అవసరమైన వనరులను, వ్యవస్థలను నిర్మించాల్సి వుందన్నారు.

ఆర్థిక వారధులను నిర్మిస్తున్న భారత్

ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య అడ్డంకులు, అవరోధాలు పెరుగుతుండగా మరోపక్క భారత్ ఆర్థిక వారధులను నిర్మిస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. "అడ్డంకులను తగ్గించడం, వ్యాపార, వాణిజ్యాలకు గల అవకాశాలను పెంపొందించడం ఇదొక్కటే తమ దృక్పథమని స్పష్టంచేశారు. 2014 నుంచి భారత్, దాదాపుగా 40దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుందని తెలిపారు. ఈ ఏడాది బ్రిక్స్‌దేశాల అధ్యక్ష స్థానం హోదాలో వ్యవసాయం, ఆరోగ్యం, నైపుణ్యాలు, స్మార్ట్ గ్రిడ్‌లు వంటి రంగాల్లో కొత్త సహకార నెట్‌వర్క్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇక్కడ భారత మంటపంలో జరుగుతున్న బిజినెస్ ఫోరం సమావేశాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. స్టార్టప్‌లను, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ)లను మార్కెట్లు, ఫైనాన్స్‌తో అనుసంధానించేం దుకు బ్రిక్స్ ఇంక్యుబేటర్ నెట్‌వర్క్, బ్రిక్స్ ఎంఎస్ఎంఈ పోర్టల్, స్టార్టప్ ఇన్నొవేషన్ ఫండ్ వంటి అదనపు చొరవలను భారత్ చేపట్టిందని తెలిపారు. "సముద్రమార్గాలన్నీ సురక్షితంగా వున్నపుడు, సరఫరా మార్గాలు తెరిచివున్నపుడు, నావికులకు భద్రత వున్నపుడు మా త్రమే అంతర్జాతీయ వాణిజ్యం ముందుకు సాగుతుంది"అని మోడీ స్పష్టంచేశారు. మొత్తంగా ప్రపంచ జనాభాలో 50శాతం బ్రిక్స్ దేశాల్లోనే వున్నారని, అంతర్జాతీయ జీడీపీలో 40శాతం వాటా ఈ దేశాలదేనని, వాణిజ్యంలో 25శాతానికి పైగా వాటా ఈ దేశాలదేనని మోడీ గుర్తు చేశారు. "అదొక్కటే కాదు, ఇన్నేళ్ళలో అంతర్జాతీయ జిడిపి దాదాపుగా రెండున్నర రెట్లు పెరగగా, బ్రిక్స్ దేశాల సంయుక్త జీడీపీ ఏకంగా దాదాపు నాలుగున్నర రెట్లు పెరిగింది." అని మోడీ తెలిపారు. అంటే బ్రిక్స్ దేశాల ఆర్థిక శక్తిసామర్థ్యాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థ శక్తి సామర్థ్యాలతో పోలిస్తే దాదాపుగా రెట్టింపుగా వుందన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించిన షర్మిల

మొదటిపేజీ తరువాయి

స్థానిక పోరులో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని వేగవంతం చేయడం కోసం 8 మంది సీనియర్ నాయకులతో కూడిన 'రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ'ని ఆమె ఏర్పాటు చేశారు. ఈ అత్యున్నత కమిటీకి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డిని చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ మానిటరింగ్ కమిటీలో మాజీ కేంద్ర మంత్రులు, సీనియర్ నాయకులకు ప్రాధాన్యత కల్పించారు. కమిటీ కన్వీనర్‌గా మాజీ కేంద్ర మంత్రి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేడీ శీలం బాధ్యతలు నిర్వర్తించనున్నారు. సభ్యులుగా సీడబ్ల్యూసీ సభ్యులు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రులు పల్లంరాజు, కిల్లి కృపారాణి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, రాజ్యసభ మాజీ సభ్యుడు, పార్టీ అధికార ప్రతినిధి తులసిరెడ్డిని నియమించారు. వీరితో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియా నిర్వహణ, ఎన్నికల సమన్వయ ఇన్‌ఛార్జి బాధ్యతలను నెల్లూరు డీసీసీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డికి అప్పగించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గరిష్ఠ సంఖ్యలో స్థానాలను కైవసం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని మానిటరింగ్ కమిటీకి షర్మిల స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఎన్నికల విధివిధానాల ఖరారు, గెలుపు గుర్రాలైన అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలు, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాల బాధ్యతలను ఈ కమిటీయే చూస్తుందని ఆమె వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మానిటరింగ్ కమిటీతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆదేశించారు.

అనలాగ్ పన్నీర్‌పై నిషేధం

మొదటిపేజీ తరువాయి

పన్నీర్ పేరుతో చలామణి అవుతున్న డైరీయేతర, కృత్రిమ ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్, ప్యాకింగ్, నిల్వ, రవాణా, పంపిణీ మరియు విక్రయాలపై ఈ నిషేధం వర్తిస్తుంది. ఈ మేరకు రాష్ట్ర ఆహార భద్రతా విభాగం (టీజీ సేఫ్) ఉత్తర్వులు జారీ చేసింది. 2026 సెప్టెంబర్ 10వ తేదీ నుంచి ఈ ఆదేశాలు రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే అమల్లోకి వచ్చాయి.ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్, 2006లోని సెక్షన్ 30(2)(ఝ) ప్రకారం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ ఉత్తర్వులతో రాష్ట్రంలో కల్తీ పన్నీర్ తయారీ, విక్రయాలకు అడ్డుకట్ట పడనుంది.

'స్థానిక' ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. కూటమిలోనే పోటీ చేస్తామని, అభ్యర్థుల ఎంపిక, సీట్ల పంపకంపై పార్టీ నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రతి కార్యకర్త పార్టీ ఆదేశాల మేరకు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి, జాతీయ సహ సంఘటన ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్‌జీ మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి అక్టోబరు 17వరకు నిర్వహించనున్న సేవా సంకల్ప అభియాన్‌ను ప్రతి కార్యకర్త భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే పార్టీకి ప్రధాన ప్రాధాన్యమని, ఎన్నికలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా మన ఊరు-మన జెండా కార్యక్రమాన్ని తూర్పు గోదావరి జిల్లాలో విజయవంతంగా నిర్వహించి, పార్టీ శ్రేణుల్లో స్ఫూర్తిని రగిలించారంటూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజుతోపాటు జిల్లా నాయకులను మాధవ్ అభినందించారు. సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓ వీరప్పన్.. ఓ రేవంత్!

రేవంత్ సీఎం అవడం.. వీరప్పన్ మంత్రి అయినట్లే: కేటీఆర్

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ అటవీ శాఖ మంత్రి అయితే ఎలా ఉంటుందో, భూ దందాలు చేసే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం కూడా అలాగే ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్ సర్కార్ తీరుపై తీవ్ర ఆరోపణలు చేశారు.

సీఎం కాకముందు రేవంత్ రెడ్డి ఆర్టీఐని అడ్డం పెట్టుకుని బ్లాక్‌మెయిల్ చేసి బతికేవారని, అలాంటి వ్యక్తి ఇప్పుడు ఏకంగా ముఖ్యమంత్రి అయ్యారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఒక ముఠాను ఏర్పాటు చేసి, వారి కనుసన్నల్లో 22ఏ భూ దందా నడిపిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం తెచ్చే ప్రతి స్కీం వెనుక ఒక స్కాం ఉందని, హిల్ట్ పాలసీ, మూసీ రివర్‌ఫ్రంట్, ఫ్యూచర్ సిటీ పేర్లతో వేల ఎకరాల భూములను కాజేసేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఫార్మాసిటీని రద్దు చేసి భూదందాలకు తెరలేపారని దుయ్యబట్టారు.కేసీఆర్ హయాంలో ఫాక్స్‌కాన్ వచ్చిన కొంగరకలాన్ భూములపై రేవంత్ కన్ను పడిందని, అక్కడ రూ.వెయ్యి కోట్ల కుంభకోణానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. ధరణి పోర్టల్‌లో వేలిముద్ర లేకుండా ఇంచు భూమి కూడా మార్చలేరని, కానీ ఇప్పుడు భూభారతితో పెద్ద ఎత్తున గోల్‌మాల్ జరుగుతోందని విమర్శించారు.

భూములను కాపాడాల్సిన కాపలాదారులే కబ్జాదారులుగా మారారని అన్నారు. దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో భూదోపిడీ జరుగుతోందని, ఈ వ్యవహారాలతో రేవంత్ రెడ్డి త్వరలోనే రాజీనామా చేయాల్సి వస్తుందని కేటీఆర్ జోస్యం చెప్పారు. మరో రెండేళ్లలో కేసీఆర్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

నాణ్యమైన విద్యే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

స్వల్పకాలిక చర్చలో సీఎం మాట్లాడారు. తెలంగాణ విద్యా విధానంపై సభలో చర్చ జరగడం ఒక శుభ పరిణామమని అన్నారు. చర్చ సందర్భంగా సభ్యుల నుంచి వచ్చే సూచనలపై సమీక్షించి తగిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్ని స్తుందని హామీ ఇచ్చారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రెండు అంశాలను ప్రాధాన్యతగా తీసుకున్నారని గుర్తు చేశారు. దేశంలోని ఏ విద్యా సంస్థ అయినా నెహ్రూ వేసిన పునాదులపైనే నిర్మితమైందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న చాలా యూనివర్సిటీలు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన వేనని తెలిపారు. విద్య ఒక్కటే ప్రజల జీవితాల్లో వెలుగును తీసుకొ స్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సీపెక్ సర్వేలో సామాజిక వెనుకబాటుకు ఆస్తులు, అంతస్తులు కాకుండా విద్య లేకపోవడమే కారణమని తేలిందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రపంచంతో పోటీ పడాలంటే విద్యా విధానంలో తీసుకు రావాల్సిన అంశంపై చర్చించాల్సిన అవసరం ఉందని అభి ప్రాయపడ్డారు. ఆ దిశగా విద్యా కమిషన్ ఏర్పాటు చేశామనీ, ఆ కమిషన్ ఇచ్చిన నివేదికను పరిశీలిం చినట్టు తెలిపారు. అనంతరం కె. కేశవరావు నేతృత్వం లో కమిటీని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఆ కమిటీకి సభ్యులు సల హాలు, సూచ నలు అందిస్తే ప్రభు త్వం స్వీకరిం చేందు కు సిద్ధం గా ఉందని స్పష్టం చేశారు. విద్య కోసం బడ్జెట్ ను 15 శాతానికి పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2023-24 బడ్జెట్ లో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖ కు రూ.19,093 కోట్లు కేటాయిస్తే, తమ ప్రభుత్వం 2024-25 బడ్జెట్ లో రూ.21,292 కోట్లు కేటాయించిందని గుర్తుచేశారు. దానిని 2025-26 బడ్జెట్ లో రూ.23,108 కోట్లకు, 2026-27 బడ్జెట్ లో రూ. 26,647 కోట్లకు పెంచినట్టు తెలిపారు.

కేవలం మూడేండ్లలో విద్యా శాఖ బడ్జెట్ ను రూ.7,554 కోట్లకు పెంచామని వివరించారు. విద్యా శాఖకు పూర్తి స్థాయి మంత్రి లేరని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శిం చడాన్ని ప్రస్తావి స్తూ, ముఖ్య మంత్రి ఆ శాఖను నిర్వ హిస్తున్నా రంటే ఆది అత్యంత ప్రధాన మైనదని అర్థమని సీఎం తెలిపారు.ముఖ్య మంత్రిగా తాను విద్యపై సమీక్షిస్తే ఆ సమీక్షలో మొత్తం వ్యవస్థ ఉంటుందని చెప్పారు.ఆ మాత్రం తేడా కూడా సభ్యునికి తెలియకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. తనకు విద్యా శాఖపై ఒక ప్యాషన్ ఉందని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లో నే ఉందని, తలరాతలు మార్చేది విద్యా అని నమ్మి విద్యా శాఖ తన దగ్గర పెట్టుకున్నానని వివరణ ఇచ్చారు. ప్రపంచంలోనే బెస్ట్ ప్రాక్టీసెస్ ను తీసుకొచ్చే క్రమంలో కొన్ని నిర్ణయాలు చేసినప్పుడు కొన్ని వివాదాలు తలెత్తుతాయంటూ, అలాంటిదే పాలిటె క్నిక్ కాలేజీలకు సంబంధించిన జీవో ఎంఎస్ నెం.97 అని సీఎం ఉదహరించారు.

విద్యకు ప్రాధాన్యం :మంత్రి శ్రీధర్ బాబు

అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు ఈ అంశంపై చర్చను ప్రారంభిస్తూ తమ ప్రభుత్వానికి విద్య, వైద్యం ప్రాధాన్యాంశాలని చెప్పారు. అందుకే రెండున్నరేండ్లలో విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. ప్రీప్రైమరీ సెక్షన్లను ప్రారంభించామనీ, రెడీ టూ వర్క్ ఫోర్స్ గా తీర్చి దిద్దేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీగా ప్రారంభం, కరిక్యులంలో మార్పులు చేర్పులు, ప్రముఖ కంపెనీల్లో ఇంటర్న్ షిప్, డిగ్రీ, ఇంజినీరింగ్ లో బీఎఫ్ఎస్ఐ కోర్సులకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ , ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఆ పథకాన్ని విద్యా సంస్థల్లో బోధన, భోధనేతర సిబ్బందికి వర్తింపు, 104 టీపీఎస్ ల ఏర్పాటు, టీ హబ్ తరహాలో వరంగల్ లో ఇంక్యుబేషన్ హబ్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. తమ హయాంలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో అడ్మిషన్స్ 27 శాతానికి పెరిగాయని హర్షం వ్యక్తం చేశారు. రూ.21 వేల కోట్ల అంచనాతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్టు వివరించారు. డైట్ చార్జీలను 40 శాతం, కాస్మొటిక్ చార్జీలను 212 శాతం పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. మెగా డీయస్సీని నిర్వహించడంతో పాటు టీచర్ల బదిలీలు, పదోన్నతులు చేపట్టామని శ్రీధర్ బాబు తెలిపారు.

విదేశాల్లో విజయవంతంగా అమలవుతున్న విద్యా సంస్కరణలను పరిశీలించేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులను అక్కడికి పంపించినట్టు తెలిపారు. రూ.500 కోట్లతో 93 కేజీబీవీలను ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ గా అభివృద్ధి చేసే ప్రక్రియను ప్రారంభించినట్టు వెల్లడించారు. కోఠి ఉమెన్స్ కళాశాలను మహిళా యూనివర్సిటీగా మార్చి రూ.500 కోట్లు కేటాయింపు, రాష్ట్రంలో 65 ఐటీలను ఏటీసీలుగా అభివృద్ధి చేసి, మరో 127 ఐటీఐలను ఏటీసీలుగా మార్చేందుకు ప్రణాళిక రూపొందించి అమలు చేస్తోందని మంత్రి వివరించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించినట్టు తెలిపారు. తమకు బేషజాలు లేవనీ, విద్యావ్యవస్థను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తుందని స్పష్టం చేశారు.

పాలనలో స్పీడ్ పెరగాల్సిందే..

మొదటిపేజీ తరువాయి

వారి నుంచి వివరణ తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌ను ఆదేశించారు. పరిపాలనలో జవాబుదారీతనం ముఖ్యమని, ఐఏఎస్ అధికారుల పనితీరుపై 360 డిగ్రీల నివేదికను అందరి అభిప్రాయాలతో రూపొందిస్తామని తెలిపారు. కార్యదర్శులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించాలని, అప్పుడే పనితీరును మెరుగుపరుచుకోగలమని సూచించారు.

నెల రోజుల్లో ఫైళ్లన్నీ ఆన్‌లైన్‌లోనే..

ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత, వేగం కోసం కీలక నిర్ణయం తీసుకున్నారు. నెల రోజుల్లో అన్ని శాఖల దస్త్రాలను పూర్తిగా ఆన్‌లైన్‌లోకి మార్చాలని స్పష్టం చేశారు. ఈ గడువు తర్వాత భౌతిక (మాన్యువల్) ఫైళ్ల నిర్వహణను తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. ఈ అంశంపై నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశిస్తూ, మంత్రులు కూడా దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చంద్రబాబు సూచించారు.

క్షేత్రస్థాయి పర్యటనలతో సమస్యల పరిష్కారం

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చే దరఖాస్తులను ప్రజలు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. "జిల్లా స్థాయిలో కలెక్టర్లు, నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు, మండల స్థాయిలో అధికారులు తరచుగా గ్రామాలకు వెళ్తే చాలా సమస్యలు అక్కడికక్కడే పరిష్కారమవుతాయి. ఇకపై ఈ పర్యటనల వివరాలను కూడా సమర్పించాలి" అని అన్నారు.

సమస్యలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలపై ప్రజల్లో సానుకూల దృక్పథం ఏర్పడాలని ఆకాంక్షించారు. పనితీరు సరిగా లేని వారిని పక్కనపెట్టి, సమర్థంగా పనిచేసే వారిని గుర్తించి ప్రోత్సహించాలని స్పష్టం చేశారు.

గ్రామ, వార్డు సిబ్బందికి జాబ్ చార్ట్

స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో సిబ్బందిపై పనిభారాన్ని హేతుబద్ధీకరించాలని (రేషనలైజ్ చేయాలని) అధికారులను ఆదేశించారు. ఒకే ఉద్యోగిపై ఎక్కువ భారం మోపకుండా, అందరికీ సమంగా బాధ్యతలు అప్పగించేలా చూడాలన్నారు. ప్రతి పంచాయతీ పరిధిలోని స్వర్ణ గ్రామ సిబ్బందికి విధులను స్పష్టం చేస్తూ ఒక జాబ్ చార్ట్ సిద్ధం చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి స్వర్ణవార్డు, గ్రామ కార్యాలయానికి ఒక ఎలక్ట్రిక్ సైకిల్ అందించాలని కూడా సూచించారు.

కలెక్టర్లకు సీఎం చంద్రబాబు డెడ్‌లైన్లు..

ప్రతి శాఖకు స్పష్టమైన లక్ష్యాలు

రాష్ట్రంలో పాలనను గాడిన పెట్టే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగానికి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రెండు రోజుల పాటు నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ప్రతి శాఖకు నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశిస్తూ, వాటిని పూర్తి చేయడానికి కచ్చితమైన గడువును ఖరారు చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం నుంచి అభివృద్ధి పనుల వరకు ప్రతి అంశంలోనూ వేగం పెంచాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన భూ వివాదాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. దీర్ఘకాలిక భూ సమస్యలను 2027 మార్చి నాటికి పూర్తిగా పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సెక్షన్-22ఏ దరఖాస్తులను 2026 అక్టోబర్ నాటికి క్లియర్ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గృహ నిర్మాణం రంగంలో భాగంగా, 2027 మార్చి నాటికి 5.32 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణమే అప్పగించాలని స్పష్టం చేశారు.

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. 2028 డిసెంబర్ నాటికి ప్రతి గ్రామీణ ఇంటికీ కుళాయి కనెక్షన్ అందించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలను యుద్ధప్రాతిపదికన కల్పించాలని సూచించారు. తాగునీటి సరఫరాకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, జలవనరులను పునరుద్ధరించాలని జలవనరుల శాఖకు దిశానిర్దేశం చేశారు.

రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్య, ఉపాధి రంగాలపై ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. 2027 నాటికి రాష్ట్రంలో నూరు శాతం అక్షరాస్యత సాధించాలని, 50 లక్షల మంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోర్సులలో శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. పరిశ్రమలను ప్రోత్సహించడం, 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడం, ఎంఎస్ఎంఈ పార్కులలో మౌలిక వసతులు కల్పించడం ద

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

తెలుగు గంగ కాల్వకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.





ఆళ్లగడ్డ సెప్టెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్ ఆళ్లగడ్డ మండలం లోని అహోబిలం సమీపన గల గాండ్లరు రిజర్వాయర్ నుండి తెలుగు గంగ కాల్వకు నీటిని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ విడుదల చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు, ప్రజలకు అవసరానికి అనుగుణంగా నేడు గండ్లేరు రిజర్వాయర్ వద్ద నీటిని వదలడం జరిగిందని, ఈ నీటిని ముందుగా సాగునీటి కోసం కాకుండా తాగునీటి కోసం వాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గండ్లేరు రిజర్వాయర్ నుండి విడుదలైన ఈ నీటిని ముందుగా చెరువులు, కుంటలు నింపుకోవాలని ఈ నీటిని ముందుగా తాగునీటి కోసంవినియోగించుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కోరారు.గండ్లేరు రిజర్వాయర్ నీటి సామర్థ్యం పెంచుకోవడానికి 40 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు సంబంధిత అధికారులకు పంపడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

కోకో కాంపిటిషన్లో విన్నర్స్ గా నిలిచిన కె పి జి స్కూల్ విద్యార్థినిలు



ఆళ్లగడ్డ సెప్టెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్ ఆళ్లగడ్డ తాలూకా ఎర్రగుంట్ల మండలం ఎర్రగుంట్లలోని గాయత్రి హై స్కూల్లో ఇంటర్ స్కూల్ కోకో కాంపిటీషన్లో నిర్వహించిన వివిధ ప్రవేట్ పాఠశాలల విద్యార్థుల క్రీడాకారుల కోకో కాంపిటీషన 14 గర్ల్స్ కోకో క్రీడలలో విన్నర్స్ విజేతగా ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని కే పి జి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థినిలు విజేతలుగానిలిచారు. జ్ఞాపికలను సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని సాయంకాలం ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల లోని కే పి జి హై స్కూల్ లో క్రీడాకారులను అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు అమీరబాషా అభినందిశీచి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పి ఈ టి మాస్టర్లు మనోహర్, సుందరం గారిని అభినందిస్తూ శు భాకాంక్షలుతెలియజేశారు కే పి జి హై స్కూల్ విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించడం చాలా శుభపరిణామమని ఆళ్లగడ్డ చదువుల గడ్డ క్రీడాకారుల స్ఫూర్తిగా విద్యార్థులను చదువులతోపాటు క్రీడాకారులుగా తీర్చిదిద్దడం స్ఫూర్తి దాయకమని. క్రీడల వలన విద్యార్థులకు క్రమశిక్షణ, ఆరోగ్యం, దేశభక్తి, ఐక్యత,బుద్ధి, వికాసం,సృజనాత్మకత, శారీర ధృడత్వం కలిగి భావి పౌరులుగా ఉన్నత శ్రేణిలో రాణించగలరని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మొహమ్మద్ రఫీ, ఉపాధ్యాయులు, విద్యార్థని, విద్యార్థులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఆళ్లగడ్డ.డి యస్ పి శ్రీనివాసరావు

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్



ఆళ్లగడ్డ లో మొదలు కానున్న గణేష్ ఉత్సవానికి సంబందించిన ఆహ్వాన పత్రికలను ఈరోజు సాయంకాలం ఆళ్లగడ్డ గణేష్ ఉత్సవ కేంద్ర సమితి ఆహ్వాన పత్రికలను ఙ్ఞా చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది, మండల సి ఐ కి,ఎ స్సై కి, ఫైర్ స్టేషన్ వారికి ఆహ్వాన పత్రికలు అందించడమైనది.ఈ కార్యక్రమం లో ఆళ్లగడ్డ గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మండపాలకు పర్మిషన్ తప్పనిసరి



కరెంట్ ఎన్ఓసీ తీసుకోవాలి
డీజేలకు అనుమతి లేదు
మహిళలు, చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు
డీఎస్పీ చంద్రశేఖర్

అనంతపురం క్రైమ్, సెప్టెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్):
వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసుల సూచనలు, నిబంధనలు పాటించాలని అనంతపురం డీఎస్పీ చంద్రశేఖర్ సూచించారు. నగర పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. పోలీస్ కాంప్లెక్స్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేడుకల నిర్వహణకు ముందుగానే అవసరమైన అనుమతులు పొందాలని సూచించారు.
గణేష్ మండపాల్లో విద్యుత్ వినియోగానికి సంబంధించి కరెంట్ ఎన్ఓసీ తప్పనిసరిగా తీసుకోవాలని డీఎస్పీ తెలిపారు. మండపాల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్లు, భద్రతా ఏర్పాట్ల విషయంలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. వేడుకల కారణంగా సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా శబ్ద కాలుష్యానికి కారణమయ్యే డీజేలకు అనుమతి లేదని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. వేడుకల పేరుతో అధిక శబ్దం చేస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించవద్దన్నారు. ఇతర మతాలు, వర్గాలు, వ్యక్తుల మనోభావాలు దెబ్బతినేలా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా సంయమనం పాటించాలని కోరారు. గణేష్ ఉత్సవాలు సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా నిర్వహించాలని సూచించారు.నిమజ్జన కార్యక్రమం సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని డీఎస్పీ సూచించారు. చిన్న పిల్లలను నిమజ్జన కార్యక్రమాలకు తీసుకెళ్లకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జనసమ్మర్దం, నీటి ప్రాంతాల వద్ద పిల్లల భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదన్నారు.అలాగే వేడుకల సందర్భంగా మహిళలు, చిన్నారుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, వేధింపులకు పాల్పడడం లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ చంద్రశేఖర్ హెచ్చరించారు. వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వ హించేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

అహోబిలం అభివృద్ధికి 25 కోట్లు మంజూరు

ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్
ఆళ్లగడ్డ మండలం అహోబిలం ఆలయ అభివృద్ధికి కేంద్రం రూ.25 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.అహోబిలం ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం గా ఈ 25 కోట్ల రూపాయల మొత్తాన్ని ఉపయోగిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.అహోబిలం పుణ్యక్షేత్రాన్ని దృష్టిలో ఉంచుకొని ఎగువ,దిగువ క్షేత్రాలను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.25 కోట్ల నిధులను మంజూరు చేసిందని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిందని దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల నుంచి వచ్చే భక్తులకు పరిశు భ్రంగా, సుందరంగా, అన్ని సౌకర్యాలతో. ఆలయం ఉండేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలియజేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేశారు.
గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అహోబిలం పుణ్యక్షేత్రాన్ని రాజకీయ అవసరాలకు మాత్రమే ఉపయోగించుకున్నారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అహోబిలం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు చేస్తున్నామని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ .కేంద్రం మంజూరు చేసిన రూ.25 కోట్లను ఎగువ, దిగువ అహోబిలం క్షేత్రాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులకు కేటాయించినట్లు తెలిపారు. అటవీ శాఖ నుంచి వచ్చిన



కొన్ని అభ్యంతరాల కారణంగా కొన్ని పనులను తొలగించాల్సివచ్చినప్పటికీ, అనుమతులు లభించిన పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలియజేసారు.దిగువ అహోబిలం అభివృద్ధికి రూ.18.7 కోట్లుకేటాయించామని దిగువ అహోబిలంలో రూ.18.7 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ఇప్పటికే ప్రారంభమైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో ఆలయ మ్యూజియం, పార్కింగ్ సౌకర్యాలు, టాయిలెట్ బ్లాకులు, స్ట్రీట్ లైట్లు, మఠాల వద్ద లైటింగ్, సీసీ కెమెరాలు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు.ఎగువ అహోబిలంకు రూ.3.5 కోట్లు కేటాయించా మని.ఎగువ అహోబిలం ప్రాంతం అటవీ శాఖ పరిధికి సంబందించినది కావడశే తో, అటవీశాఖ కు సంబంధించిన అంశాల కారణంగా మొదట



ప్రతిపాదించిన సుమారు రూ.6.5 కోట్ల పనుల్లో కొన్ని తొలగించాల్సి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం అనుమతి లభించిన మేరకు సుమారు రూ.3.5 కోట్లతో ఆలయానికి ముందున్న మండపాల నిర్మాణానికి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ పనులకు కూడా శంకుస్థాపన చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.అహోబిలం అభివృద్ధి విషయంలో భక్తులు, స్థానికులు, దేవుడిని నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాలు, మఠాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నివర్గాలఅభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి పనులు చేపడతామని ప్రభుత్వం స్పష్టం చేసిందని.భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు అహోబిలం ప్రాంతాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.ఈ కార్యక్రమం లో దేవస్థానం ఆలయ అర్చకులు, , రూరల్ యస్ ఐ వరప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణహిత గణేష్ చతుర్థి సంబరాలు

మట్టి, పసుపు, పత్రాలు, కూరగాయలు, ధాన్యాలతో వినాయక ప్రతిమల తయారీ
21 రకాల పూజా మొక్కల ప్రదర్శన..
పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల అవగాహన ర్యాలీ

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 11)
విశ్వవిద్యాలయం కర్నూలుకు చెందిన కె.వి.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాలలో పర్యావరణహిత గణేష్ చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల వృక్షశాస్త్ర విభాగం, ఎకో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు మట్టి, పసుపు, పత్రాలు, కూరగాయలు, వివిధ రకాల ధాన్యాలతో పర్యావరణహిత వినాయక ప్రతిమలను తయారు చేసి ప్రదర్శించారు.
గణేష్ చతుర్థి పూజలో ప్రాముఖ్యత కలిగిన 21 రకాల మొక్కలను కూడా ప్రదర్శించారు. ఆయా మొక్కల ఔన్నత్యం, ఔషధ గుణాలు, సాంస్కృతిక ప్రాధాన్యతను విద్యార్థులు సందర్శకులకు వివరించారు.
కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. భారతి, వృక్షశాస్త్ర అధ్యాపకులతో కలిసి పూజా కార్యక్రమం నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణహిత పదార్థాలతో వినాయక ప్రతిమలను తయారు చేసి పూజించడం శు భపరిణామమన్నారు. రసాయనిక పదార్థాలతో



తయారయ్యే ప్రతిమలకు బదులుగా పర్యావరణానికి మేలు చేసే ప్రతిమలను వినియోగించి ప్రకృతిని పరిరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులను ఆమె అభినందించారు.
అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు పర్యావరణహిత పదార్థాలతో గణేష్ ప్రతిమలను తయారు చేసి పర్యావరణాన్ని కాపాడాలని నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు.
కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి.వి. రంగారెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ బి. పరిమళాదేవి, వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పి. హెలెన్ కుమారి, డాక్టర్ ఎస్. శైలజ, శ్రీమతి బి. భవాని, డాక్టర్ ఎస్. స్వరూప రాణి, డాక్టర్ జె. వసుంధరతో పాటు వివిధ



విభాగాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈఎన్టీ సదస్సులో ఆధునిక వైద్య సాంకేతికతపై శిక్షణ

కర్నూలు మెడికల్ కాలేజీలో ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి సదస్సు

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 11)
కర్నూలు మెడికల్ కాలేజీలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఈఎన్టీ (చెవి, ముక్కు, గొంతు) సదస్సులో భాగంగా మొదటి రోజు ప్రీ-కాన్ఫరెన్స్ వర్క్‌షాప్‌లు, పీజీ విద్యార్థుల పేపర్ ప్రజెంటేషన్లు ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 514 మంది వైద్యులు, ఈఎన్టీ నిపుణులు సదస్సుకు నమోదు చేసుకుని హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఈఎన్టీ వైద్యరంగంలో అందుబాటులోకి వస్తున్న ఆధునిక శస్త్రచికిత్సా విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై వైద్యులకు ప్రత్యక్ష శిక్షణ అందించేలా ఐదు ప్రత్యేక ప్రీ-కాన్ఫరెన్స్ వర్క్‌షాప్‌లు నిర్వహించారు.మ్యానికిన్స్, షీప్ లంగ్, పిగ్ లంగ్‌పై బ్రాంకోస్కోపీ శిక్షణ, షీప్ హెడ్‌పై ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ, షీప్ హెడ్‌పై కోబ్లేషన్ శిక్షణ, ఫేషియల్ ప్లాస్టిక్స్‌ముఖం-ఐటి, మ్యానికిన్స్‌పై సియాలెండోస్కోపీ తదితర అంశాలపై వైద్యులకు ఆచరణాత్మక శిక్షణ అందించారు. ఆధునిక వైద్య పద్ధతులను ప్రత్యక్షంగా నేర్చుకునేలా ఈ వర్క్‌షాప్‌లు కొనసాగాయి.అదేవిధంగా పీజీ విద్యార్థుల కోసం 76 కేస్ ప్రజెంటేషన్లు, 34 కేస్ సిరీస్ ప్రజెంటేషన్లు నిర్వహించారు. వివిధ క్లిష్టమైన



ఈఎన్టీ కేసులపై విద్యార్థులు తమ అధ్యయనాలు, వైద్య అనుభవాలను నిపుణుల సమక్షంలో ప్రజెంట్ చేశారు.ఈ రాష్ట్రస్థాయి సదస్సు ద్వారా ఈఎన్టీ వైద్యరంగంలో వస్తున్న ఆధునిక చికిత్సా విధానాలు, శస్త్రచికిత్సా పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై వైద్యులకు అవగాహన కల్పించడంతో పాటు, వివిధ ప్రాంతాల నుంచి హాజరైన నిపుణుల మధ్య వైద్య పరిజ్ఞానం, అనుభవాల పరస్పర మార్పిడికి వేదికగా నిలుస్తోంది.
కార్యక్రమంలో అడిషనల్ డీఎంఈ, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ కాలేజీ



ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ హరిచరణ్, ఏపీఎంసీ అబ్జర్వర్ డాక్టర్ సింగరి ప్రభాకర్, ఏపీఎంసీ చైర్మన్ డాక్టర్ నందకిశోర్, స్టేట్ కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ చైర్మన్, కర్నూలు మెడికల్ కాలేజీ ఈఎన్టీ విభాగాధిపతి డాక్టర్ హరికృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ మహేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి వేడుకల్లో డీజేలకు అనుమతి లేదు

నిమజ్జనానికి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి -శిరువెళ్ల ఎస్సై మధుసూదన్

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్
ఆళ్లగడ్డ తాలూకా శిరువెళ్ల లో వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సిరివెళ్ల ఎస్సై మధుసూదన్ సూచించారు. నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో వినాయక చవితి వేడుకల సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వినాయక నిమజ్జనం రోజున భక్తులు, నిర్వాహకులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు. ముఖ్యంగా నిమజ్జనం సమయంలో ఒకరిపై ఒకరు కెమికల్ పౌడర్లు చల్లుకోవడం వల్ల కళ్లకు తీవ్ర



గాయాలు కలిగే ప్రమాదం ఉందని తెలిపారు. అందువల్ల కెమికల్ పౌడర్లకు దూరంగా ఉండి, సంప్రదాయ పద్ధతుల్లోనే వేడుకలను నిర్వహించాలని కోరారు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధుల భద్రతపై నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.గ్రామాల్లో సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి, శాంతియుతంగా వేడుకలు నిర్వహించే మండపాలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎస్సై మధుసూదన్ తెలిపారు.నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం కోసం అవసరమైన వాహనాలు, విద్యుత్ సౌకర్యం, భద్రతా ఏర్పాట్లు, ఇతర మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచుకోవాలి.ముందుగానే పరిశీలించుకోవాలని తెలిపారు.పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను విజయవంతంగా నిర్వహించుకోవాలని ఎస్సై మధుసూదన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

వైసీపీ అనుకూలులకే సంక్షేమ ఫలాలు

టీడీపీ పాలనలో అర్హులందరికీ సంక్షేమం

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

డీఎస్సీలో అక్రమాలంటూ గొడ్డలి పార్టీ ఆరోపణలు



అనంతపురం సంక్షేమం, సెప్టెంబరు 11 (రిపబ్లిక్ న్యూస్):
అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అర్హులను పక్కనపెట్టి ఆ పార్టీకి అనుకూలంగా ఉన్నవారికే సంక్షేమ పథకాలు అందించారని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు, అబ్జర్వర్, కురువ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దేవేంద్రప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్ నగర్‌లోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తమ వద్దకు మొత్తం 1,325 అర్జీలు రాగా, వాటిలో 1,286 అర్జీలను పరిష్కరించామని, తాజాగా వచ్చిన మరో 24 అర్జీలను కూడా పరిష్కరించినట్లు తెలిపారు. పింఛన్ల విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ప్రస్తుతం ప్రతి నెల మొదటి రోజే పింఛన్లు అందిస్తున్నామని, రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని చెప్పారు. వికలాంగులకు 6 వేలు వరకు సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.
విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని, కుటుంబంలో ఎంతమంది చదువుతున్న పిల్లలు ఉంటే అంతమందికి " తల్లికి వందనం " పథకం ద్వారా ప్రయోజనం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సంవత్సరం 10 వేల 120 కోట్ల రూపాయలు విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా ప్రభుత్వం అందజేస్తున్నారు.
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యారంగానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. 16 వేల 340 పైగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టామని, గతంలో వైఎస్ఆర్సిపి 300 కేసులు పెట్టినప్పటికీ టీచర్ ఉద్యోగాల రాకూడదని, డీఎస్సీపై నమోదైన కేసులను పరిష్కరించి డీఎస్సీ నిర్వహించడం జరిగిందన్నారు. డీఎస్సీ నిర్వహించి 16 వేల ఉద్యోగాలు కల్పిస్తే... ఈరోజు డీఎస్సీలో అక్రమాలు జరిగాయి అంటూ " గొడ్డలి" పార్టీ మాట్లాడుతున్నారు.
గత ఐదేళ్లలో ఉద్యోగాల కల్పనలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని దగ్గుపాటి ప్రసాద్ విమర్శించారు. మద్యం వ్యవహారంలో భారీ అక్రమాలు జరిగాయని, గత పాలనలో మద్యం దుకాణాల నిర్వహణలో పారదర్శకత లేదని విమర్శించారు. ప్రస్తుతం లక్కీ డ్రా విధానంలో వైన్‌షాపుల కేటాయింపు చేపడుతున్నామని తెలిపారు. అమరావతిని రాష్ట్ర రాజధానిగా చట్టబద్ధం చేసి, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులను పూర్తి చేస్తున్నామని చెప్పారు.
రాయలసీమ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు ప్రాంతంలో సోలార్ ప్లాంట్లు, ఉమ్మడి అనంతపురంలో డిఫెన్స్ పరిశ్రమలు, తిరుపతిలో అపోలో, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి పరిశ్రమల ఏర్పాటుతో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని అన్నారు. రాయలసీమకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయని పేర్కొన్నారు.
హంద్రీ–నీవా ద్వారా నీటి లభ్యత పెంచేందుకు చర్యలు చేపట్టామని, గతంలో 1,800 క్యూసెక్కులుగా ఉన్న నీటి



ప్రవాహాన్ని 4 వేల క్యూసెక్కులకు పెంచే దిశగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అనంతపురం నగరంలో డంపింగ్ యార్డు, వ్యర్థాల నిర్వహణ, రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. రోజువారీగా చెత్తను సేకరించి వ్యర్థాలను ఎరువుగా మార్చే విధానాన్ని అమలు చేస్తున్నామని వివరించారు.
ఈ సందర్భంగా కురువ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దేవేంద్రప్ప మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. డీఎస్సీ నియామకాలపై కేసులు వేసి నిరుద్యోగ యువతను ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. వైసీపీ అనుకూలంగా ఉన్నవారికి సంక్షేమ పథకాలు అందిస్తూ, అర్హులను పక్కనపెట్టారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.

టవర్ల నిర్మాణాన్ని అడ్డుకోవడం సరికాదు

రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తాం -తహసీల్దార్ రఘు





రాయదుర్గం విద్యుత్, సెప్టెంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్): ప్రజాప్రయోజనాల కోసం చేపడుతున్న విద్యుత్ హైటెన్షన్ ట్రాన్స్‌మిషన్ టవర్ల నిర్మాణ పనులను అడ్డుకోవడం సరికాదని బొమ్మనహాల్ తహసీల్దార్ రఘు అన్నారు. బొమ్మనహాల్ మండలం ఎల్‌బీనగర్ వద్ద రెజోనియా కంపెనీ ఆధ్వర్యంలో జరుగుతున్న టవర్ నిర్మాణానికి ఓ రైతు అభ్యంతరం వ్యక్తం చేయడంతో శుక్రవారం రెవెన్యూ, పోలీసు అధికారుల సమక్షంలో పనులు కొనసాగించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ టవర్ నిర్మాణానికి అవసరమైన స్థల విస్తీర్ణం మేరకు రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తున్నామని తెలిపారు. పంట నష్టం జరిగినా నిబంధనల ప్రకారం పరిహారం చెల్లిస్తామన్నారు. టవర్ నిర్మాణం జరిగినప్పటికీ భూమిపై హక్కులు రైతులకే ఉంటాయని స్పష్టం చేశారు. కొందరు వ్యక్తులు అధిక పరిహారం వస్తుందంటూ రైతుల్లో అపోహలు కల్పించడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.విద్యుత్ ప్రతి ఒక్కరికీ అవసరమైన మౌలిక వసతి అని, ప్రజాప్రయోజనాల కోసం చేపడుతున్న ప్రాజెక్టుకు రైతులు సహకరించాలని కోరారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ట్రాన్స్‌మిషన్ టవర్ల నిర్మాణాన్ని అడ్డుకునే అవకాశం లేదన్నారు. ఇప్పటికే రైతులకు సాధ్యమైనంత ఎక్కువ పరిహారం అందించేలా కలెక్టర్ చర్యలు తీసుకున్నారని తెలిపారు.
రెజోనియా కంపెనీ ప్రాజెక్టు మేనేజర్ గిరిప్రసాద్ మాట్లాడుతూ కర్ణాటకలోని దావణగెరె నుంచి కడప జిల్లా సీకేదిన్నె వరకు 311 కిలోమీటర్ల మేర 808 ట్రాన్స్‌మిషన్ టవర్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే 706 టవర్ల నిర్మాణం పూర్తయిందన్నారు. అనంతపురం జిల్లాలోని మూడు, నాలుగు ప్రాంతాల్లో కొందరు రైతుల్లో అపోహలు ఏర్పడటంతో పనులకు ఆటంకాలు ఎదురవుతున్నాయని చెప్పారు. ఇది కేవలం ప్రైవేటు సంస్థకు సంబంధించిన ప్రాజెక్టు కాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజాప్రయోజనాల ప్రాజెక్టు అని పేర్కొన్నారు.

వైకుంఠం జ్యోతి నిరంతర కృషి వలన ఏబీసీ కాలువకు నీటి విడుదల





చిప్పగిరి, సెప్టెంబర్, 11, (రిపబ్లిక్ న్యూస్) ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి నిరంతర కృషి పట్టుదల వలన ఏసీబీ కాలువకు శుక్రవారం నీటి విడుదల చేయడం జరిగిందని మండల కన్వీనర్ కొండా పురుషోత్తం, సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు, సాగునీటి అధ్యక్షుడు నగరడోన కిష్టప్ప విలేకరుల సమావేశంలో తెలిపారు, నాయకులు మాట్లాడుతూ హెచ్ఎన్ఎస్-ఎస్ కాలువ నుంచి ఏబీసీ కాలువకు నీరు విడుదల కావడంతో ఆలూరు, చిప్పగిరి, హొలహర్వి మండలాల ప్రజల నీటి సమస్యకు పరిష్కారం లభించిందని,ప్రజల నీటి సమస్యను పరిష్కరించేందుకు ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి విజయవాడలో మూడు రోజుల పాటు ఉండి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మరియు ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు , కలిసి ఏబీసీ కాలువకు నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారని,మూడు మండలాల ప్రజలకు నీటి సమస్యకు పరిష్కారం చూపించిన వైకుంఠం జ్యోతి ప్రజల తరఫున కృతజ్ఞతలు అని తెలిపారు ఈ కార్యక్రమంలో బెల్దోనా కోసంకి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, చిప్పగిరి క్లస్టర్ ప్రభాకర్, బంటనహళ్ సురేష్, నగరడోన రామలింగారెడ్డి, రామదుర్గం రామచంద్ర, దేవులపాడు మీసాల రామాంజనేయులు, దాసప్ప, తదితరులు పాల్గొన్నారు.

కరవు సహాయక చర్యలు తీసుకోవడం లో కాలయాపన ఎందుకు..

రైతులు, వ్యవసాయ కూలీల బాధలు పాలక ప్రభుత్వాలకు పట్టదా...

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల. శేఖర్ ఆరోపణ..



దేవనకొండ(ప్రజా రిపబ్లిక్ న్యూస్):-
రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు లేక రైతులు తమ చెమటను ధార పోసి విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు కొనుగోలు చేసి భూమిలో పోశారని, పెట్టిన పెట్టుబడి చేతికి రాదేమో అనే బాధతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో గ్రామాల్లో ఉన్నారని, కరువు బారిన పడిన రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందేమో అని గంపెడు ఆశలతో ఎదురుచూస్తున్న రైతులకు నిరాశ ఎదురవుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కరువు సహాయ చర్యలకు పూనుకోకపోవడం దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా వుందని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల. శేఖర్ తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక, రైతు, చేతి వృత్తిదారుల సమాఖ్య, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా దేవనకొండ తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాకు సిపిఐ మండల కార్యదర్శి ఎమ్. నరసారావు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆవుల శేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 600 మండలాలకు పైగా తీవ్ర కరువు బారిన పడినప్పటికీ, కరువు సహాయక చర్యలు తీసుకోవడం మానేసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఊక దంపుడు ఉపన్యాసాలకే పరిమిత మయ్యారని అన్నారు. గత జూన్ మాసం నుండి ఇప్పటివరకు వర్షాలు లేక రైతులు, వ్యవసాయ కూలీలు, చేతి వృత్తిదారులు, కౌలు రైతులు వలసలు పోతున్నారని అన్నారు. వర్షాలు లేనందువల్ల బోర్లు, బావులు, చెరువులన్నీ పూర్తిగా ఎండిపోయాయని, భూగర్భ జలాలు కూడా ఇంకిపోయాయని, కర్నూలు జిల్లాలో పడమటి తాలూకాలకు ఉపయోగపడే హంద్రీ – నీవా కాలువలో నీళ్లు పారుతున్నప్పటికీ కనీసం త్రాగడానికి కూడా మంచినీళ్లు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఈ నీళ్లన్నీ ఎక్కడ పోతున్నాయి అని ఆయన ప్రశ్నించారు. రైతుల వేసిన పంటలకు ఎకరానికి 50 రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, బ్యాంకుల్లో వున్న అన్ని రకాల అప్పులను రద్దు చేయాలని,పంట ఇన్సూరెన్స్ తక్షణమే వర్తించేలా చూడాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు 30 కేజీల బియ్యం, 30 కేజీల గోధుమలు తో పాటు 16 రకాల నిత్యవసర వస్తువులు చౌక డిపోల ద్వారా ఇవ్వాలని, కరువు సహాయక చర్యల్లో భాగంగా నెలకు 10 వేల రూపాయలు కరువు పెన్షన్లు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం పనులు మొదలు పెట్టి వలసలు ఆపాలని కోరారు.ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి 700/- రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రశ్నించే పవన్ కళ్యాణ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉండి గ్రామీణ ప్రాంతాల్లో పేదలు,రైతులు పడుతున్న ఇబ్బందులపై మాట్లాడకపోవడం చాలా విడ్డూరం అని అన్నారు. పాలక పార్టీ, ప్రజా ప్రతినిధులు కరువు పై ఎక్కడ మాట్లాడటం లేదని, వారి ఆదాయ మార్గాలు వెతుక్కుంటున్నారని ఆయన విమర్శించారు. ఇంత తీవ్రంగా కరువు ఉంటే ప్రజా ప్రతినిధులు ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా కరువు ప్రాంతాలను శాసనసభ్యులు, మంత్రులు గ్రామాల్లో పర్యటించి రైతులను, వ్యవసాయ కూలీలను ఆదుకోవడానికి కృషి చేయాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులు, వ్యవసాయ కూలీలను ఏ విధంగా కరువు బారినుండి ఆదుకుంటారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు కే. మద్దిలేటి శెట్టి పాల్గొని మాట్లాడుతూ.. కర్నూలు జిల్లాలో అనేక మండలాల్లో గ్రామీణ ప్రాంతాల్లో త్రాగడానికి కూడా మంచి నీరు లేదని, రైతులు తమ వద్ద ఉన్న మూగజీవాలకు పశు గ్రాసం, నీళ్లు లేక కబేలాలకు తరలిస్తున్నారని అన్నారు. జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు పంట నష్టం అంచనా వేయడంలో విఫలం చెందారని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా పంట నష్టం అంచనా వేసి కరువు మండలాలను ప్రకటించాలని లేనిపక్షంలో రెవిన్యూ ఆఫీసులు ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ ప్రజాసంఘాల నాయకులు గోవిందు శ్రీనివాసులు కోదండ నరసింహులు రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి పెద్దారెడ్డి చేయూత

అబ్దుల్ కుటుంబానికి రూ.4 లక్షల ఆర్థిక సాయం

తాడిపత్రి సంక్షేమం, సెప్టెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్):



కష్టాల్లో ఉన్న కార్యకర్త కుటుంబానికి తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అండగా నిలిచారు.గత ఏప్రిల్ 27న హత్యకు గురైన వైఎస్సార్‌సీపీ కార్యకర్త అబ్దుల్ (బండ) కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.4 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు.అబ్దుల్‌ను కోల్పోయిన కుటుంబానికి పార్టీ తరఫున అండగా ఉంటామని చెప్పారు.
ఎలాంటి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదిలిపెట్టబోమని పెద్దారెడ్డి భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యుల పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. అవసరమైన సమయంలో మరింత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు కష్టకాలంలో అండగా నిలవడం నాయకత్వ బాధ్యతని పెద్దారెడ్డి తెలిపారు. కార్యకర్త కుటుంబంలోని వ్యక్తిని కోల్పోతే.. ఆ కుటుంబానికి పార్టీ, నాయకత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.కార్యకర్త కుటుంబానికి ఆర్థిక చేయూత అందించడంతో పాటు భవిష్యత్తులోనూ అండగా ఉంటామని,ఆపద సమయంలో కార్యకర్త కుటుంబం వద్దకు వెళ్లి పరామర్శించి సహాయం అందించిన పెద్దారెడ్డి పై పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి

టిడిపి నేత కప్పట్రాళ్ల మల్లికార్జున

దేవనకొండ సెప్టెంబర్ 11 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-
ఆలూరు నియోజకవర్గ ఇంచార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు టీడీపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.టీడీపీ సీనియర్ నాయకుడు కప్పట్రాళ్ల మల్లికార్జున ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని



సూచించారు.అదేవిధంగా గ్రామంలోని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజల నుంచి నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని మల్లికార్జున తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడమే ఇంటింటి ప్రచారం ప్రధాన ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, పెద్ద కౌలుట్లయ్య, అమీర్ భాష, వెంకటేష్, లింగన్న, కురవ ఈరన్న, బాలు, రంగనాయకులు, లక్ష్మన్న, హరిచంద్ర కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంతకల్లప్ప స్వామి ఆలయానికి శ్రీశైల జగద్గురువు రాక

గుంతకల్ సెప్టెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)



శ్రీ గుంతకల్లప్ప స్వామి ఆలయానికి శ్రీశైల జగద్గురువు మహాస్వామివారు విచ్చేయనున్న సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని మండపంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జగద్గురువుకు ఘనంగా స్వాగతం పలికేందుకు భక్తులు, వీరశైవ భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.శ్రీశైల జగద్గురువు మహాస్వామివారు గుంతకల్లప్ప స్వామి ఆలయంలోని మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలు అందించనున్నారు. అనంతరం భక్తులను ఉద్దేశించి జగద్గురువు మహాస్వామివారి అనుగ్రహ భాషణం ఉండనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమాన్ని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పూజారి బసప్ప, పూజారి లింగప్ప, కురువ సంఘం నాయకులు, వీరశైవ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొననున్నారు.కార్యక్రమ ఏర్పాట్లపై గుంతకల్ నియోజకవర్గం అధ్యక్షులు.కే. సోమిశేఖర్, లింగన్న గౌడ్ , ఎం ర్ ఫ్ మల్లికార్జున, మందాలప్ప కడియాల శివ, నీలకంఠ, కళ్లే ఈశ్వరప్ప తిరుపాల్, మల్లయ్య,కనకవీటి లక్ష్మీనారాయణ, కనక వీటి మోహన్,కొమ్మ లింగమూర్తి, గులుపాళ్యం శివన్న, అనిల్, మధు, బాబు, తిమ్మప్ప, తదితరులు వివరాలు వెల్లడించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

వినాయక ఘాట్‌లో ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కేంద్రం

పర్యావరణహిత వినాయక చవితికి ప్రోత్సాహం.. ప్రజలు మట్టి విగ్రహాలనే వినియోగించాలని పిలుపు





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 11)

పర్యావరణ పరిరక్షణలో భాగంగా కర్నూలు వినాయక ఘాట్‌లో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కర్నూలు ప్రాంతీయ కార్యాలయం, కర్నూలు నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఒబులేష్ ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. వివిధ వినాయక ఉత్సవ కమిటీల ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పి.వి. కిషోర్ రెడ్డి ముఖ్య అతిథులు, ఇతర ప్రముఖులను సన్మానించారు.పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని సుమారు 50 పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో మట్టి వినాయక విగ్రహాల తయారీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి పర్యావరణానికి హానికరమైన పదార్థాలతో తయారయ్యే విగ్రహాలను వినియోగించకుండా మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని అధికారులు సూచించారు. మట్టి విగ్రహాల వినియోగం ద్వారా పర్యావరణంతో పాటు జలవనరుల పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు.వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా నిర్వహించాలని, ప్రజలు అధికంగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, కర్నూలు నగరపాలక సంస్థ విజ్ఞప్తి చేశాయి.కార్యక్రమంలో సెట్కూర్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వేణుగోపాల్, డీసీఐఎఫ్ నారాయణ రెడ్డి, డీసీఎల్ వెంకటేశ్వర్లు, కాలుష్య నియంత్రణ మండలి జోనల్ కార్యాలయ ఎస్ఈఈ నరేంద్రబాబు, జేఎస్ఓ జి. నరసింహులు, లయన్స్ క్లబ్ కర్నూలుకు చెందిన రాయపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మానవతావాది పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి : మిద్దింటి కిషోర్





పుంగనూరు ప్రతినిధి సెప్టెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్

రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డి మానవత వాది అని వైసిపి రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్ అన్నారు శుక్రవారం ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి 49వ జన్మదిన పురస్కరించుకొని పలు కార్యక్రమాలు నిర్వహించారు గత 20 సంవత్సరాలుగా పెద్దిరెడ్డి సేవా దృక్పథాన్ని పునికి పుచ్చుకొని ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నట్లు వివరించారు యానాది కాలనీ ఎస్టీలకు దుప్పట్లు దుస్తులు పంపిణీ నుంచి ఆనాటి నుంచి నేటి వరకు అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు సేవకు ఎల్లలు లేవన్నట్లుగా మదనపల్లిలోని దేవత నగర్ లో చైతన్య సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు విద్యార్థులకు అన్నదాన శిబిరాన్ని పుంగనూరు వైసిపి అబ్జర్వర్ జింక చలపతి ఆధ్వర్యంలో నిర్వహించారు తనకు ఊహ తెలిసినప్పటి నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన తనయుడు మిథున్ రెడ్డిల వెంటే ఉన్నట్లు వివరించారు రాజంపేట నియోజకవర్గాల పరిధిలోగల మండలాలకు సాగునీరు తాగునీరు అందించిన ఘనత ఎంపీ మిథున్ రెడ్డికి దక్కుతుందన్నారు అంతేకాకుండా మదనపల్లి సమీపంలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ఎంతో కృషి చేసినట్లు తెలిపారు కర్ణాటక సరిహద్దులు అనంతపూర్ అదేవిధంగా పుంగనూరు కుప్పం వంటి ప్రాంతాల నుంచి దేవస్థానం విద్యాసంస్థలు ఆరోగ్య కేంద్రాలు ఉన్న తిరుపతి నగరానికి నాలుగు లైన్ల రోడ్లను అదేవిధంగా ఎక్స్ ప్రెస్ రోడ్లను వేయించడంలో ప్రధాన పాత్ర పోషించిన ఎంపీ మిథున్ రెడ్డికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు వీటన్నింటినీ మించి తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆసియా సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి యువతకు ఆదర్శప్రాయుడని కొనియాడారు అనంతరం చౌడేపల్లి మదనపల్లి చైతన్య సొసైటీ లలో భారీ ఎత్తున అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేతన్న భరోసా పెన్షన్ దరఖాస్తు కోసం బ్యాంక్ స్టేట్‌మెంట్ అవసరం లేదు: సవిత



అమరావతి సెప్టెంబర్,11 (రిపబ్లిక్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత కార్మికులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. 'నేతన్న భరోసా' పెన్షన్ పథకం దరఖాస్తు ప్రక్రియలో అత్యంత కీలకమైన నిబంధన నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇకపై పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే నేతన్నలు బ్యాంక్ ఖాతా సమర్పించాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడించారు.బ్యాంక్ స్టేట్‌మెంట్‌కు ప్రత్యామ్నాయంగా సంబంధిత మాస్టర్ వీవర్ (సొసైటీ/యజమాని) ఇచ్చే ధ్రువీకరణ పత్రంతో పాటు వేతన వివరాల పత్రాన్ని అందిస్తే సరిపోతుందని మంత్రి స్పష్టం చేశారు. బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్ల సేకరణలో అర్హులైన చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సాంకేతిక ఇబ్బందులను గమనించి ప్రభుత్వం ఈ సులభతర నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. 50 ఏళ్లు నిండిన అర్హులైన నేతన్నలందరికీ తప్పకుండా పింఛన్లు మంజూరు చేస్తామని, నేతన్నల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందోనని అన్నారు.

కర్నూలును తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలి

రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తిదారులకు ప్రత్యేక కరువు ప్యాకేజీ ప్రకటించాలి



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 11)

కర్నూలు జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) రాష్ట్ర కార్యదర్శి కె. జగన్నాథం, సీపీఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఏఐకేఎస్ జాతీయ సమితి పిలుపులో భాగంగా చేతివృత్తిదారుల సమైక్య, కౌలు రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఏపీ రైతు సంఘం ఏఐకేఎస్ కల్లూరు మండల కార్యదర్శి బి.వి. రాముడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ వర్షాభావంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సకాలంలో వర్షాలు కురవకపోవడంతో అనేక ప్రాంతాల్లో పంటల సాగు ముందుకు సాగలేదని, ఇప్పటికే సాగు చేసిన పంటలు సైతం ఎండుముఖం పట్టాయని తెలిపారు. రైతులు పెట్టిన పెట్టుబడులను కోల్పోయి అప్పుల భారంలో కూరుకుపోతున్నారని, వ్యవసాయ కార్మికులకు పనులు లేక గ్రామాల నుంచి వలసలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ సంక్షోభం కారణంగా చేతివృత్తిదారుల జీవనోపాధి కూడా దెబ్బతింటోందన్నారు.

ప్రధాన డిమాండ్లు

తీవ్ర వర్షాభావ పరిస్థితులను జాతీయ విపత్తుగా ప్రకటించి రాష్ట్రానికి ప్రత్యేక కరువు సహాయ ప్యాకేజీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు పంటల బీమా పరిహారాన్ని వెంటనే చెల్లించాలని కోరారు.

పంటలు సాగు చేయలేకపోయిన రైతులు, కౌలు రైతులకు జీవనోపాధి సహాయం అందించాలని, రైతులుకౌలు రైతుల పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను గుర్తించి వారికి ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా పరిహారం, రుణ సహాయం అందించాలని కోరారు.

పంటలు ఎండిపోకుండా అవసరమైన నీటిని సరఫరా చేసి, నీటి రవాణా ఖర్చులను ప్రభుత్వమే భరించాలని, కరువు ప్రభావిత గ్రామాల్లో పశువులకు ఉచిత మేత, తాగునీరు అందించాలని కోరారు. వలసలను అరికట్టేందుకు పెద్దఎత్తున ఉపాధి హామీ పనులు చేపట్టి ప్రతి కుటుంబానికి తగినంత పని కల్పించాలని, ఉపాధి హామీ కార్మికులకు రోజుకు రూ.700 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

బియ్యంతో పాటు 16 రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా రేషన్ షాపుల ద్వారా అందించాలని, కరువు ప్రభావిత రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తిదారులకు నెలకు రూ.10 వేల కరువు పింఛన్ మంజూరు చేయాలని కోరారు. చేతివృత్తిదారుల రుణాలను రద్దు చేసి సబ్సిడీతో కొత్త రుణాలు అందించాలని, కరువు ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల విద్యా ఫీజులను మాఫీ చేసి చదువులు కొనసాగించేందుకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని, గ్రామీణ యువతకు స్థానికంగా ఉపాధి కల్పించేందుకు వ్యవసాయ అనుబంధ, ఆహార శుద్ధి, చిన్నతరహా పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కోరారు.

కర్నూలు జిల్లాలో నెలకొన్న పరిస్థితులను ప్రభుత్వం తక్షణమే సమగ్రంగా పరిశీలించి కరువు జిల్లాగా ప్రకటించి సహాయక చర్యలు ప్రారంభించాలని నాయకులు డిమాండ్ చేశారు. రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తిదారులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. ఈశ్వర్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు నల్లన్న, భద్రకుమార్, అన్వర్ భాష, సి. కుమార్, మహిళా సమైక్య నాయకురాళ్లు కోటమ్మ, మునెమ్మ, పెద్దటేకూరు సీనియర్ నాయకులు, రైతు నాయకులు పుల్లన్న, భాష, డప్పు కళాకారుడు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

నూతన సమరోత్తేజంతో రాష్ట్ర మహాసభలు

రాయలసీమ సాగునీటి సమస్యపై సమరశంఖం -రైతు వ్యతిరేక విధానాలపై నేతల ధ్వజం





అనంతపురం ప్రతినిధి, సెప్టెంబరు 11 (రిపబ్లిక్ న్యూస్):

అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) 9వ రాష్ట్ర మహాసభలు శుక్రవారం అనంతపురం నగరంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విజ్ఞాన భవన్‌లో నూతన సమరోత్తేజంతో ప్రారంభమయ్యాయి. ముందుగా అంబేద్కర్ భవన్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అరుణోదయ కళాకారుల నృత్య ప్రదర్శనలు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సభ ప్రారంభ ఉపన్యాసకులు మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు పాల్గొన్నారు.ముఖ్య అతిథులుగా ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య, దశరథ రామిరెడ్డి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు, ఓపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి రామ్ కుమార్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, చిట్టి పార్టీ వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శి పాల్గొన్నారు.

అమరవీరులకు ఘన నివాళులర్పించిన నాయకులు

ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఇండ్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు రామ్‌కుమార్‌తో పాటు వివిధ జిల్లాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సభా ప్రాంగణంలో అమరవీరులను స్మరించుకుంటూ రాష్ట్ర అధ్యక్షుడు ఇండ్ల ప్రభాకర్ ఏఐకేఎంఎస్ ఎర్రజెండాను ఎగురవేశారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పిస్తూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ప్రారంభ సభకు ఇండ్ల ప్రభాకర్, ఎం. దుర్గాప్రసాద్, ఎస్.వి.వి. సత్యనారాయణ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు.

రాయలసీమకు సమృద్ధిగా నీరు విడుదల చేయాలి

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు రామ్‌కుమార్ మాట్లాడుతూ రాయలసీమకు సాగునీరు అందించడంపై పాలకులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.



శ్రీశైలం ప్రాజెక్టులో నీటి కేటాయింపులను పునఃపరిశీలించి రాయలసీమకు సమృద్ధిగా నీరు విడుదల చేయాలని, గోదావరి, కృష్ణా నదుల నుంచి రాయలసీమకు తగిన నీటి వాటా కేటాయించాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలతో పాటు రాయలసీమ సాగునీటి సమస్యపై మహాసభల్లో లోతుగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలని కోరారు.

మోదీ ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలం

సంయుక్త కిసాన్ మోర్చా ఆంధ్రప్రదేశ్ కన్వీనర్, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు ప్రారంభోపన్యాసం చేస్తూ రాష్ట్రంలో నీటి వనరుల నిర్వహణలో శాస్త్రీయ విధానాలు లోపించడంతో రాయలసీమతో పాటు ఉత్తరాంధ్ర, కోస్తా మెట్ట ప్రాంతాల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హంద్రీనీవా, గాలేరునగరి ప్రాజెక్టుల ద్వారా ఆశించిన స్థాయిలో సాగునీరు అందడం లేదని విమర్శించారు. భారీగా నిధులు ఖర్చు చేసినప్పటికీ ప్రాజెక్టుల ప్రయోజనం రైతులకు పూర్తిస్థాయిలో అందడం లేదని పేర్కొన్నారు.

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తోందని వడ్డే శోభనాద్రీశ్వరరావు ఆరోపించారు. పన్ను రాయితీలు, సబ్సిడీలు, రుణ మాఫీల ద్వారా కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూరుస్తున్నారని విమర్శించారు. గతంలో తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతాంగం ఉద్యమించి వాటిని వెనక్కి తీసుకునేలా చేసిందన్నారు. రైతాంగానికి నష్టం కలిగించే విధానాలను పాలకులు విడనాడాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అమరావతి నిర్మాణం, పారిశ్రామికాభివృద్ధి పేరుతో భూసేకరణకు ప్రాధాన్యం ఇస్తోందని, రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అమరావతిపై భారీగా ఖర్చు చేయడం కంటే రాయలసీమ, ఉత్తరాంధ్రలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేసేందుకు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రాజెక్టుల ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించాలి

రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బి. దశరధరామిరెడ్డి.ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ రాయలసీమలో సాగునీటితో పాటు తాగునీటి సమస్య కూడా తీవ్రంగా ఉందన్నారు. ప్రాంతానికి చెందిన అన్ని ప్రభుత్వాలు సాగునీటి విషయంలో అన్యాయం చేశాయని విమర్శించారు. రాయలసీమ ప్రాజెక్టులను పూర్తిచేసి సాగు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాలకులు సమస్యలను పట్టించుకోకపోతే ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అన్ని జిల్లాల ప్రతినిధులు, మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ ఎం భాష, చంద్రశేఖర్, జిల్లా ఓపిడిఆర్ అధ్యక్షుడు రజాక్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగరాజు, పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు వీరనారప్ప, ఏకే మెస్ జిల్లా కార్యదర్శి కృష్ణ, ఏఐకే మెస్ అధ్యక్షుడు రాయుడు, పి డి ఎస్ యు నాయకుడు వీరేంద్ర, పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్‌వాష్ అండ్ గో'

అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న కర్నూలు పోలీసులు

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 11)

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కర్నూలు జిల్లా పోలీసులు వినూత్నంగా 'స్టాప్‌వాష్ అండ్ గో' కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తూ డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నారు.ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్ల పరిధిలోని జాతీయ రహదారులపై లారీలు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, ఆర్టీసీ బస్సులు, కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరో వాహనాలను పోలీసులు ఆపి



తనిఖీలు నిర్వహిస్తున్నారు. వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు తదితర భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు.రాత్రివేళ సుదీర్ఘ ప్రయాణాలతో అలసిపోయే డ్రైవర్లకు కొద్దిసేపు విశ్రాంతి కల్పించడంతో పాటు, ముఖం నీటితో కడిగించి అప్రమత్తం చేసి ప్రయాణాన్ని కొనసాగించేలా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.వాహనాలను అతివేగంగా నడపకూడదని, రాంగ్ రూట్‌లో ప్రయాణించకూడదని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని డ్రైవర్లకు పోలీసు అధికారులు సూచిస్తున్నారు. డ్రైవర్లు అప్రమత్తంగా, నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు తెలిపారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో

ఘనంగా పి.వి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు.

శ్రీ కట్టా పుట్టాలమ్మ సన్నిధిలో పూజలు,ఉచిత రక్తదానం, చీరల పంపిణీ.













రైల్వేకోడూరు సెప్టెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్.

ఓబులవారిపల్లె మండలం మంగంపేట పంచాయతీ జాతీయ రహదారి పక్కన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ వేడుకలు వైఎస్సార్సీపీ రాయలసీమ జోన్ బూత్ కమిటీ కన్వీనర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు భారీకేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంచి కొని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ నిధులు అన్నా జిందాబాద్ మిథున్ రెడ్డి జిందాబాద్ చిత్తూరు చిరుత జిందాబాద్ అంటూ నినాదాలతో ప్రాంగణం దద్దరిల్లినది, ఈ శుభవేడుకలు పండగలా సాగాయి.

ప్రభాత సమయాన్నే శ్రీ కట్టా పుట్టాలమ్మ అమ్మవారి దివ్య సన్నిధిలో మిథున్ రెడ్డి పేరున ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, ప్రియతమ నేత రాజంపేట పార్లమెంటు సభ్యులు పి.వి మిథున్ రెడ్డి ఆయురారోగ్యాలతో, ఉన్నత పదవులతో నూరేళ్లూ వర్ధిల్లాలని ఆధ్యాత్మిక నీరాజనాలు అర్పించారు. అంతే కాకుండా పూజలు అనంతరం విచ్చేసిన భక్తులకు,ప్రజలకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు.మంగంపేట బైపాస్ వద్ద కార్యకర్తల ఉత్సాహాల నడుమ భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షల తోరణాలు విరియపూయించారు. కేవలం సంబరాలకే పరిమితం కాకుండా ప్రాణదానంతో సమానమైన ఉచిత రక్తదాన శిబిరం, మాతృమూర్తులకు ప్రేమపూర్వకంగా ఉచిత చీరల పంపిణీ చేపట్టి సేవలోనూ స్ఫూర్తిగా నిలిచారు.

ఈ సందర్భంగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "సామాన్య కార్యకర్తను సైతం గుర్తించి ఉన్నత స్థానాన నిలిపే మహోన్నత వ్యక్తిత్వం మిథున్ రెడ్డి గారిది" అని ప్రశంసించారు. 2014 నుండి నేటివరకు రాజంపేట లోక్‌సభ వేదికగా, రైల్వేకోడూరు నియోజకవర్గ రూపురేఖలు మారుస్తూ రైల్వే అండర్ బ్రిడ్జ్‌లు, విశాల జాతీయ రహదారులు, స్వచ్ఛమైన మినరల్ వాటర్ ప్లాంట్లు, వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపే ఉచిత మోటార్ బైక్‌లు, పాస్‌ల పంపిణీతో అభివృద్ధి ప్రవాహాన్ని పారించారు. విదేశాల్లో కన్నుమూసిన భౌతిక కాయాలను ఉచిత అంబులెన్స్ సౌకర్యంతో సొంత నిధులతోనే కడసారి ప్రయాణాన్ని చేర్చిన కరుణామయుడు ఆయన అని కొనియాడారు.స్థానిక నేతలు, ఉత్సాహవంతమైన యువత, వైఎస్సార్సీపీ శ్రేణులు మరియు మహిళలు విశేషంగా తరలివచ్చి, తమ ఎంపీ మిథున్ రెడ్డికి ఆత్మీయ జన్మదిన మంగళ శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటసుబ్బయ్య ఓరుగంట అనిల్ స్వామి రెడ్డి అద్దె వెంకటేశు మొగుల్ మొగిలి నవీను చంటి సుబ్రహ్మణ్యం రమణ వెంకటేశు రాజ్యము ఇర్ఫాను శీను బాలసుబ్రమణ్యం ప్రకాష్ సుంకమ్మ వెంకటమ్మ మణెమ్మ వెంకటసుబ్బయ్య సుబ్బరాయుడు తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు,

రైల్వే కోడూరులో.....

మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మిథున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు అద్భుతంగా నిర్వహించడం జరిగినది భారీ కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు కే పంచుకొని మిథున్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో ఓబులవారిపల్లె మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కొత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రమేష్ సీనియర్ నాయకులు సిడి నాగేంద్ర,మైనార్టీ నాయకుడు రఫీ, దుర్గా నాగేంద్ర, ఎంపీటీసీ దుర్గ ప్రసాద్ పలువురు సర్పంచులు ఎంపీటీసీలు కార్యక్రమంలో పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు,

పుల్లంపేటలో.....

పుల్లంపేట మండలం రామసముద్రంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ముద్దా బాబుల్ రెడ్డి, రైల్వే కోడూరు మాజీ వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించి మానవతా సేవ దృక్పథాన్ని చాటుకున్నారు, సందర్భంగా బాబుల్ రెడ్డి, ధ్వజారెడ్డి మాట్లాడుతూ మంచితనానికి సేవా దృక్పథానికి నిదర్శనం ఎంపీ మిథున్ రెడ్డి అని ఆయన పది కాలాలపాటు చల్లగా వర్ధిల్లాలని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మండలం శ్రీనివాసులు, సుదర్శన్ రెడ్డి, రమణయ్య, షఫీ, లతా కృష్ణారెడ్డి, శైలజ, ఎంపీటీసీ చంగయ్య తదితర కార్యకర్తలు మిథున్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి నినాదాలతో హోరెత్తించారు.

అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ.

రైల్వే కోడూరు సెప్టెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్.

జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పుల్లంపేట సబ్ ఇన్స్పెక్టర్ చిన్న రెడ్డప్ప డ్రోన్ కెమెరాల సహాయంతో మండలంలోని పలు ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు డ్రోన్ కెమెరా నిగ పర్యవేక్షణలో శుక్రవారం నిర్వహించారు, మండలంలో సాంఘిక కార్యకలాపాలు నియంత్రణకు మరియు గంజాయి వంటి మాదకద్రవ్యాలను నియంత్రణకు యువత పెడత్రోవ పట్టకుండా సన్మార్గంలో నడిపించేందుకు పుల్లంపేట పోలీసులు గట్టినిగా నిర్వహిస్తున్నట్లు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు మాదకద్రవ్యాలు అమ్మిన ఉపయోగించిన చర్యలు తప్పవని మత్తు పదార్థాల ఉపయోగం వల్ల యువత చెడు మార్గంలో పయనిస్తుందని ఈ స్థితిని మార్చేందుకే ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ ముందు జాగ్రత్త చర్యగా డ్రోన్ కెమెరాల సహాయంతో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు





చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు, శివారు గ్రామాలలో పేకాట, కోడి పందాలు, గంజాయి, మత్తు పదార్థాలు బహిరంగ ప్రదేశాలలో సేవిస్తూ నిర్వహిస్తున్నట్లు మా దృష్టికి రావడం వల్ల డ్రోన్ కెమెరాల సహాయంతో ఈ అసాంఘిక కార్యక్రమాల నియంత్రణకు కఠిన చర్యలు చేపడుతున్నట్లు సిఐ తెలియజేశారు ఎవరైనా ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు సమాచారమిచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు అతిక్రమించి ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, బాల్య వివాహాలను నిరోధించాలని లైసెన్సు లేని ప్రయాణం చట్ట విరుద్ధమని, హెల్మెట్ ధరించి మోటార్ వాహనాల నడపాలని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, అతిక్రమించి మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు పెట్టవలసి వస్తుందని ఈ విషయంలో తల్లిదండ్రులు జాగరులై ఉండవలెనని సీఐ తెలియజేశారు

టీటీడీ స్కూళ్లలో తన ఇద్దరు కుమారులు..

ఐఏఎస్ అధికారి గోపీనాథ్ స్ఫూర్తిదాయక నిర్ణయం

అమరావతి సెప్టెంబరు 11(రిపబ్లిక్ న్యూస్)



ఉన్నత హోదాలో ఉన్న అధికారులు తమ పిల్లలను ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదివించడం సాధారణంగా కనిపిస్తుంటుంది. కానీ, దీనికి భిన్నంగా టీటీడీ జేఈవో, ఐఏఎస్ అధికారి ప్రభల గోపీనాథ్ ఆదర్శనీయమైన నిర్ణయం తీసుకున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న తన ఇద్దరు కుమారులను టీటీడీ ఆధ్వర్యంలోని పాఠశాలల్లో చేర్పించి అందరి దృష్టిని ఆకర్షించారు.వివరాల్లోకి వెళితే.. గ్రూప్-1 అధికారిగా సర్వీసులో చేరి ఐఏఎస్ హోదా పొందిన ప్రభల గోపీనాథ్, గత ఆగస్టు నెలలోనే టీటీడీ జేఈవో (వైద్యం, విద్య)గా బాధ్యతలు చేపట్టారు. తాజాగా ఆయన తన పెద్ద కుమారుడు ఆనంద్ మహిత్‌ను తిరుపతిలోని ఎస్‌జీఎస్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతిలో, చిన్న కుమారుడు నాగ అనీష్ అగస్త్యను ఎస్వీ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతిలో చేర్పించారు. తాను బాధ్యతలు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై నమ్మకంతోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టమవుతోంది.అంతేకాకుండా గోపీనాథ్ సతీమణి ప్రతిరోజూ స్వయంగా పిల్లలను పాఠశాలకు తీసుకెళ్లి, సాయంత్రం తిరిగి ఇంటికి తీసుకువస్తున్నారు. ప్రభుత్వ, ట్రస్ట్ ఆధ్వర్యంలోని విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందనే బలమైన సందేశాన్ని తన చర్య ద్వారా చాటిచెప్పిన జేఈవో గోపీనాథ్‌పై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన నిర్ణయం ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

దేశంలో విద్యుత్ వినియోగంలో భారీ జంప్..

పదేళ్లలో రెట్టింపైన డిమాండ్

సెప్టెంబరు 11(రిపబ్లిక్ న్యూస్)

దేశంలో విద్యుత్ అవసరాలు భారీగా పెరుగుతున్నాయి. పదేళ్లలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ దాదాపు రెట్టింపైంది. 2013-14లో 135.9 గిగావాట్లుగా ఉన్న పీక్ డిమాండ్ 2026 మే 21న రికార్డు స్థాయిలో 270.8 గిగావాట్లకు చేరింది.ఇళ్లలో విద్యుత్ వినియోగం పెరగడం, పరిశ్రమలు విస్తరించడం, వ్యాపార కార్యకలాపాలు ఊపందుకోవడం దీనికి ప్రధాన కారణాలని కేంద్రం శుక్రవారం తెలిపింది. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా దేశం భారీగా పెంచింది. 2014 మార్చిలో 249 గిగావాట్లుగా ఉన్న మొత్తం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 2026 జులై నాటికి 552 గిగావాట్లకు చేరింది. దీంతో ప్రస్తుత అవసరాలను తీర్చడంతో పాటు భవిష్యత్తులో పెరగనున్న డిమాండ్‌ను ఎదుర్కొనే సామర్థ్యం పెరిగింది.విద్యుత్ సరఫరా వ్యవస్థ కూడా గణనీయంగా విస్తరించింది. 2014 ఏప్రిల్‌లో 2,91,336 సర్క్యూట్ కిలోమీటర్లుగా ఉన్న ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ 2026 జులై నాటికి 5,10,594 సర్క్యూట్ కిలోమీటర్లకు చేరింది. దీంతో దేశవ్యాప్తంగా విద్యుత్‌ను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి సరఫరా చేయడం మరింత సులభమైంది.ఇదే సమయంలో పునరుత్పాదక ఇంధన రంగంలోనూ భారత్ వేగంగా ముందుకెళ్తోంది. ఐఆర్ఈఎన్ఏ విడుదల చేసిన 'రిన్యూవబుల్ ఎనర్జీ స్టాటిస్టిక్స్ 2026' ప్రకారం పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యంలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది.2026 మార్చి 31 నాటికి దేశంలో మొత్తం శిలాజేతర విద్యుత్ సామర్థ్యం 283.46 గిగావాట్లుగా ఉంది. ఇందులో 274.68 గిగావాట్లు పునరుత్పాదక ఇంధనం, 8.78 గిగావాట్లు అణు విద్యుత్ సామర్థ్యం. 2025-26లో రికార్డు స్థాయిలో 55.3 గిగావాట్ల శిలాజేతర సామర్థ్యం అదనంగా చేరింది.

2025 జూన్‌లో భారత్ కీలక మైలురాయిని అందుకుంది. దేశంలో మొత్తం స్థాపిత విద్యుత్ సామర్థ్యంలో శిలాజేతర ఇంధనాల వాటా 50 శాతానికి చేరింది. దీంతో 2030 నాటికి చేరుకోవాల్సిన పారిస్ ఒప్పంద లక్ష్యాన్ని భారత్ ఐదేళ్లు ముందుగానే సాధించింది.ం

సోషల్ మీడియాలో 80ల ట్రెండ్..

బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఏఐ ఫోటోల వార్

సెప్టెంబరు 11(రిపబ్లిక్ న్యూస్)

సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్న '1980ల ఏఐ ఫొటో ట్రెండ్' భారతీయ జనతా పార్టీ (బీజేపీ), కాంగ్రెస్ మధ్య తీవ్రస్థాయి మీమ్ యుద్ధానికి దారితీసింది. ఈ వివాదంలోకి కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీని లాగడంతో రాజకీయ దుమారం రేగింది.

ఈ వివాదం కాంగ్రెస్ కేరళ యూనిట్ షేర్ చేసిన ఒక ఏఐ-జనరేటెడ్ చిత్రంతో మొదలైంది. 1980ల నాటి గుజరాత్ వీధి అంటూ క్యాప్షన్ జోడించి, మారుతి సుజుకి ఓమ్ని వ్యాన్ ముందు సీట్లో ఒక వ్యక్తి కూర్చుని ఉన్న ఫొటోను పోస్ట్ చేసింది. 80లలో భారత మార్కెట్లోకి వచ్చిన ఈ వ్యాన్‌ను బాలీవుడ్ సినిమాల్లో తరచూ కిడ్నాపులకు వాడే వాహనంగా చూపేవారు. ఈ నేపథ్యంలోనే దీన్ని 'కిడ్నాపింగ్ వ్యాన్' మీమ్‌గా అభివర్ణిస్తారు. దీని ద్వారా కాంగ్రెస్ గుజరాత్‌ను రాజకీయంగా లక్ష్యం చేసుకుందని విశ్లేషణలు వెలువడ్డాయి.కాంగ్రెస్ పోస్టుకు బీజేపీ తీవ్రంగా బదులిచ్చింది. బీజేపీ తెలంగాణ యూనిట్ ఒక మహిళ బార్ టేబుల్‌పై డ్యాన్స్ చేస్తున్న ఏఐ చిత్రాన్ని పోస్ట్ చేసి, 'లుసియానా, ఇటలీ. సిర్కా-1970ం' అని క్యాప్షన్ ఇచ్చింది. ఇది సోనియా గాంధీ జన్మస్థలం కావడంతో ఆమెను ఉద్దేశించే ఈ పోస్ట్ పెట్టారని స్పష్టమైంది. బీజేపీ గుజరాత్ యూనిట్ మరో అడుగు ముందుకేసి, ఓ సీనియర్ కాంగ్రెస్ నేత పొట్టి దుస్తుల్లో, చేతిలో మద్యం గ్లాస్‌తో విదేశీయుల మధ్య ఉన్నట్టుగా చిత్రాన్ని పోస్ట్ చేసింది. అయితే, తీవ్ర విమర్శలు రావడంతో ఆ చిత్రాన్ని తర్వాత తొలగించింది. బీజేపీ కేరళ యూనిట్ కూడా ఇదే తరహా చిత్రాలను షేర్ చేసింది.

వాస్తవానికి ఈ ట్రెండ్ తొలుత సాధారణ సోషల్ మీడియా ఫ్యాషన్‌గా మొదలైంది. ఏఐ టూల్స్ ఉపయోగించి గతకాలపు ఫోటోలను రూపొందించడంపై చాలామంది ఆసక్తి చూపారు. ప్రధాని నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ సహా పలువురు నేతల ఏఐ చిత్రాలు కూడా వైరల్ అయ్యాయి. శశి థరూర్ వంటి కొందరు నేతలు తమ అసలైన 80ల నాటి ఫొటోలను షేర్ చేసి ఈ ట్రెండ్‌లో పాల్గొన్నారు. అయితే, రాజకీయ పార్టీలు దీన్ని పరస్పర విమర్శలకు వాడుకోవడంతో, ఈ మీమ్ వార్ సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది.

మున్సిపల్ ఎన్నికలకు వైసీపీ సమాయత్తం

గుత్తిలో విజయమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పనిచేయాలి -ప్రజలకు చేరువై.. వార్డుల్లో పార్టీని బలోపేతం చేయాలి -కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి పిలుపు

గుత్తి, సెప్టెంబరు 11(రిపబ్లిక్ న్యూస్)

త్వరలో జరగనున్న గుత్తి మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని ఆ పార్టీ గుంతకల్లు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై. వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు.గుత్తి పట్టణంలోని కేఎం ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం గుత్తి టౌన్ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, వార్డు ఇన్‌చార్జులు, బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు, ఎన్నికల ఆశావహ అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ఎన్నికల వ్యూహంపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వై. వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు. నాయకులు, కార్యకర్తలు కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం





కోసం పోరాడాలని సూచించారు. ప్రతి వార్డులో పార్టీ పరిస్థితిని బలోపేతం చేసుకునేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని చెప్పారు.ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న ఆశావహ అభ్యర్థులు ఇప్పటి నుంచే తమ తమ వార్డుల్లో ప్రజలతో మమేకం కావాలని సూచించారు. స్థానిక సమస్యలను గుర్తించి ప్రజల తరఫున నిలబడటంతో పాటు పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.

ఐక్యంగా పనిచేస్తే విజయమే..

నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం ఎంతో ముఖ్యమని వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వ్యక్తిగత విభేదాలకు తావివ్వకుండా పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అందరూ ఐక్యంగా పనిచేయాలని కోరారు. ప్రతి వార్డులో పార్టీ శ్రేణులు చురుగ్గా పనిచేసి ప్రజల మద్దతు కూడగట్టాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తే గుత్తి మున్సిపాలిటీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఆశావహులకు దిశానిర్దేశం..

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న ఆశావహ అభ్యర్థులతో ప్రత్యేకంగా చర్చించి వార్డు స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులు దిశానిర్దేశం చేశారు. ప్రతి వార్డులో పార్టీ బూత్ కమిటీలను మరింత క్రియాశీలం చేయాలని, ఓటర్లతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. మహిళా నాయకురాళ్లు, యువత, పార్టీ అనుబంధ విభాగాలు ఎన్నికల సన్నద్ధతలో చురుగ్గా పాల్గొనాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గ యువ నాయకుడు సీబీ మంజునాథరెడ్డి, పార్టీ గుత్తి పట్టణ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ కన్వీనర్లు హుస్సేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు మొయినుద్దీన్, మాజీ ఎంపీపీ కోన మురళీధర్‌రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చంద్రగిరి రాధాయాదవ్, మాజీ జడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్‌యాదవ్, గురుప్రసాద్‌యాదవ్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్, బిందె వరలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు హేమలతరెడ్డి, మహిళా నాయకురాలు డాక్టర్ సెల్ డాక్టర్ శాంతిప్రియ, జిల్లా జనరల్ సెక్రెటరీ తోట శ్రీదేవి, రాష్ట్ర పంచాయతీరాజ్ జాయింట్ సెక్రెటరీ సీవీ రంగారెడ్డి, వైసీపీ టౌన్ ఉపాధ్యక్షుడు రంగస్వామి, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు వైపీ బాబు, సీనియర్ నాయకులు రమేష్‌రెడ్డి, జీపు రమణ, వైసీపీ ముస్లిం మైనారిటీ టౌన్ అధ్యక్షుడు ఖురేషి అన్వర్,మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు షఫీ, కోన నిశాంత్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి బ్రహ్మేంద్రకుమార్, మాజీ కౌన్సిలర్లు వాల్మీకి శివ, రమణ, వరదరాజులు, నరేష్, సుబ్బయ్య.సీనియర్ నాయకులు అప్పేచెర్ల దస్తగిరి, సునీల్‌కుమార్, డిష్ అన్వర్, రంగప్రసాద్‌రాయల్, రామ రంగారెడ్డి, హరినాథ్‌రెడ్డి, లాలు, గోపీనాథ్‌రెడ్డి, చెన్నాజీ, అరటికాయల చంద్ర, అబ్దుల్, రాజేష్, హమాలి రామాంజి, పూల మస్తాన్, పూల మహమ్మద్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల్,బోర్నపల్లి మీదుగా కడెంకు మరో బస్సు పెంచాలి

-జగిత్యాల డిపో మేనేజర్,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రయాణికుల విజ్ఞప్తి

రాయికల్ మండలం సెప్టెంబర్,11(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల – రాయికల్ – బోర్నపల్లి మీదుగా కడెం వరకు నడుస్తున్న బస్సులో రద్దీ విపరీతంగా ఉంది. ప్రస్తుతం ఉన్న ఒక్క బస్సు సరిపోవడం లేదు.
ఈ బస్సు రోజుకు మూడుసార్లు జగిత్యాల వరకు వెళ్లి మళ్లీ తిరిగి వస్తున్నా రద్దీకి తగ్గట్టు సరిపోవడం లేదు. ఉచిత బస్సు పథకం తర్వాత మహిళలు, విద్యార్థుల సంఖ్య రెండు రెట్లు పెరిగింది. ఉదయం స్కూల్, కాలేజీ టైం లో, సాయంత్రం ఆఖరి బస్సులో రద్దీ తట్టుకోలేనంతగా ఉంటోంది.డోర్ దగ్గర వేలాడుతూ ప్రయాణం చేయాల్సి వస్తోందని, సీటు దొరకడం



లేదని విద్యార్థులు, మహిళా ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుల్ అయిందనే కారణంతో కొన్ని చోట్ల బస్సు ఆపడం లేదు.ఈ విషయంపై స్థానిక నాయకులు, ప్రయాణికులు ఎమ్మెల్యే ని, జగిత్యాల డిపో మేనేజర్ ను కలిసినా ఇప్పటివరకు స్పందన లేదు జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చెప్పిన ఆయన మాటలు కూడా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదనా వ్యక్తశీ చేస్తున్నారు ఇప్పటికైనా జగిత్యాల ఆర్టీసీ మేనేజర్ జగిత్యాల,రాయికల్, వడ్డే లింగాపూర్,బోరపల్లి,కడేశీ వరకు మరో బస్సు వేయాలని ప్రజలు డిపో మేనేజర్కు విజ్ఞప్తి చేసారు కాబట్టి ప్రయాణికుల డిమాండ్ మేరకు జగిత్యాల – రాయికల్ – బోర్నపల్లి మీదుగా కడెంకు మరోసారి బస్సు సర్వీసును పెంచాలని ఆయా గ్రామల ప్రజలు కోరుతున్నారు.

రాయికల్ శ్రీశ్రీశ్రీ లలితాంబిక శక్తిపీఠం ఆలయం లో ప్రత్యేక పూజలు జరిపిన ఐ హెచ్ ఆర్ పి సి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడేపు రాజమౌళి





రాయికల్ మండలం సెప్టెంబర్,11(రిపబ్లిక్ న్యూస్) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం శ్రీశ్రీశ్రీ లలితాంబిక శక్తి పీఠం ఆలయంలో ఈరోజు అమావాస్య కలిసివచ్చిన సందర్భంగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి హాజరై ప్రత్యేక పూజలు చెప్పారు శుక్రవారం కుంకుమ పూజ అభిషేకాలు అంగరంగ వైభవం జరిగింది అమ్మవారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆయురారోగ్యంగా ఉండాలని మన కుటుంబాలు అన్ని కుటుంబాలు అందరు బాగుండాలని ఉండాలని అందులో నేనుండాలి అని కోరుకుంటూ ప్రత్యేక పూజలకు శ్రీకారం చుట్టాలని కోరుకున్నా డు ఈ కార్యక్రమంలో మిట్టపల్లి పరమేశ్వరి,జగదీశ్వర్,వేముల పద్మ నాగేందర్, వేముల కవిత హనుమాన్లు,సురతాని భాగ్య మల్లారెడ్డి,బిరుదు రాజు సుభాష్ రాజుమమత,సంగీత రాజమౌళి పాల్గొన్నారు

జగిత్యాల జిల్లాలో నేటి నుంచి రైస్ మిల్లర్ల నిరవధిక సమ్మె

ఎఫ్‌సీఐ బియ్యం సేకరణ నిలిపివేతతో ఆర్థిక భారం సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగింపు

రాయికల్ మండలం సెప్టెంబర్,11 (రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లాలో పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం నుంచి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు జగిత్యాల జిల్లా పారా బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకటించింది. ఎఫ్‌సీఐ బియ్యం సేకరణలో జాప్యం, పెండింగ్ బిల్లులు, పెరుగుతున్న నిర్వహణ ఖర్చులు, మిల్లింగ్ ప్రక్రియలోని సమస్యలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మిల్లర్లు తెలిపారు. గత రెండు నెలలుగా ఎఫ్‌సీఐ బియ్యం సేకరణ నిలిచిపోవడంతో మిల్లుల్లో బియ్యం నిల్వలు పేరుకుపోయాయని, మరోవైపు విద్యుత్, మెయింటెనెన్స్, కార్మికుల ఖర్చులు భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది ఇదే పరిస్థితి పునరావృతం అవుతోందని, శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. మిల్లింగ్ సమయంలో ఎదురవుతున్న సార్టెక్స్, షార్టేజ్ సమస్యలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ



చేయాలని కోరారు. ఓటీఆర్, టెస్ట్ మిల్లింగ్ ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు రబీ సీజన్‌లో బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఎఫ్‌సీఐ ప్లేస్‌మెంట్ ఆలస్యం కారణంగా మిల్లుల్లో బియ్యం నిల్వలు పెరుగుతున్నాయని, నిల్వలను సకాలంలో ఎఫ్‌సీఐకి తరలించేలా ప్లేస్‌మెంట్ కల్పించాలని కోరారు. ధాన్యం సేకరణ నుంచి మిల్లింగ్, బియ్యం డెలివరీ వరకు ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో ఉంచుకుని డ్రైజ్, హ్యాండ్లింగ్, లేబర్ ఛార్జీలు పెంచాలని, ధాన్యం మిల్లింగ్‌లో తరుగుదల, మిల్లింగ్ షార్టేజ్ నిబంధనలను పునఃపరిశీలించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న మిల్లింగ్ బిల్లులు, ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ విషయమై అసోసియేషన్ అధ్యక్షుడు రంగినేని నవీన్ రావు ఆధ్వర్యంలో ప్రతినిధులు గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ లత, డీసీఎస్ఓ జితేందర్ రెడ్డిలను కలిసి మిల్లర్ల సమస్యలను వివరించారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఎఫ్‌సీఐ బియ్యం సేకరణను వెంటనే ప్రారంభించి, పెండింగ్ బిల్లులు చెల్లించడంతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. మిల్లర్ల సమస్యలకు పరిష్కారం లభించే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు.

కట్కాపూర్లో ఇందిరమ్మ ఇల్లు ఆసరా పింఛన్లు ప్రత్యేక సర్వే జరిపిన రాయికల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి

రాయికల్ మండలం సెప్టెంబర్,11(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలో ఎంపీడీవో బింగి చిరంజీవి ఇందిరమ్మ ఇల్లు ఆసరా పింఛన్లు ఎంక్వేరీ లో భాగంగా ఇంటింటికి తిరిగి అసలైన లబ్దిదారులకు పింఛను మంజూరయ్యాల చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కట్కాపూర్ సర్పంచ్ పడాల పూర్ణిమ తిరుపతి మరియు వార్డు మెంబర్లు రంజిత్ రాజు అంజి కార్యదర్శి లబ్ధిదారులు కట్కపూర్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది





వ్యసనాలకు యువత దూరంగా ఉంటూ జాతీయ భావనతో దేశ ధర్మ రక్షణకు పాటుపడాలని వక్తల పిలుపు...

రాయికల్ లో ప్రణుతి జూనియర్ కళాశాలలో వి.హెచ్.పి, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్' అవగాహన సదస్సు...



రాయికల్ మండలం సెప్టెంబర్,11(రిపబ్లిక్ న్యూస్)



యువత గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, జాతీయభావంతో దేశ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. బజరంగ్ దళ్ జగిత్యాల జిల్లా రాయికల్ ప్రఖండ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రణుతి జూనియర్ కళాశాలలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన, మార్గదర్శక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్త ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత ఆరోగ్యంతో పాటు వారి విద్య, ఉద్యోగ అవకాశాలు, కుటుంబ జీవితం తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని తెలిపారు. వ్యసనాల కారణంగా అనేక కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. రాబోయే తరాలకు ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన, వ్యసనరహిత యువతను అందించడమే 'నషా ముక్త్ భారత్ అభియాన్' లక్ష్యమని అన్నారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, ఏఎస్ఐ సైఫుద్దీన్, కళాశాల ప్రిన్సిపాల్ బందెల తిరుపతి, శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా గోరక్ష ప్రముఖ్ వినయ్, మండల కో–కన్వీనర్ రాజు, కళాశాల ప్రముఖ్ వరుణ్, రవి కిరణ్, ప్రశాంత్, అజయ్, బజరంగ్ దళ్ కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పల్లే పల్లేల్లో కొలువు తీరనున్న వినాయకుల కొరకై కోరుట్ల తయారు కేంద్రాలకు తరలి వెళ్లిన వినాయక భక్తులు

రాయికల్ మండలం సెప్టెంబర్,11(రిపబ్లిక్ న్యూస్)
యావత్ ప్రపంచం అంతా ఎంతో ఆసక్తి గా ఎదురుచూస్తున్న వినాయక చవితి పండుగ రానే వచ్చింది. చిన్న పెద్ద కులాల తేడాలు లేకుండా ఎలాంటి పండుగ మరియు ఇతర మంచి కార్యక్రమాలు చేపట్టాలని అనుకున్న గాని మనమంతా కలిసి ముందుగా గణపతి పూజ మొదలుపెట్టి అందరం కలిసికట్టుగా పూజిస్తారు. దాని తరువాత ఇతరత్రా కార్యక్రమం నిర్వహించు కుంటు వస్తాము...ప్రతి గ్రామంలోనూ ప్రతీ పట్టణ పరిధిలోని అన్ని వడకట్టు పరిధిలో అందరూ కలిసి కట్టుగా వినాయక చవితి సందర్భంగా మంచిగా గత వారం రోజులుగా మండపములను తయారు చేస్తున్నారు..చిన్న పిల్లలు సైతం మేము సైతం అంటూ వినాయక చవితి పండుగ సందర్భంగా గణపతి పెడుతున్న మనీ ప్రతి ఇంటికి వెళ్లి గణపతి చందా అడుగుతు మరియు వారంతా కలిసి తలా ఇన్ని జమ చేసుకుని అందరం కలిసి గణపతి ని పెట్టుకుని పూజలు చేద్దామని వారి వద్ద డబ్బులు లేకున్నా కూడా వారి తల్లిదండ్రులకు నచ్చచెప్పు



కుంటు మేమంతా కలిసి వినాయకుడు ని పెడుతున్న మనీ చెప్పి నా వంతు కు కొన్ని డబ్బులు కావాలని వారి అమ్మ నాన్న లను అడుగుతు ఇలా అందరూ కలిసి వినాయక మండపం ఏర్పాటు చేస్తున్న క్రమంలో పండుగ వాతావరణం నెలకొంది. అందరూ కూడా భక్తి శ్రద్ధ లతో తొమ్మిది .పదకొండు రోజుల పాటు పూజలు జరిపి అందరూ ప్రతి వినాయక మండపంలో అన్నదానం కూడ నిర్వహించి వచ్చిన భక్తులు అందరికీ అన్నప్రాశదం అందచేయటం జరుగుతోంది.. .తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా రాజధాని లో వినాయక విగ్రహాలను ఎక్కువగా తయారు చేస్తారు. తరువాత రెండవ స్థానంలో జగిత్యాల జిల్లాలో కోరుట్ల పట్టణంలో పెద్దఎత్తున వినాయక విగ్రహాలను తయారు చేస్తుంటారు. కోరుట్ల పట్టణంలో వినాయక విగ్రహాలను గత ఏడాది పొడవునా తయారు చేస్తారు. వినాయక విగ్రహాలను తయారీ కొరకు కొన్నాళ్లుగా కొన్ని వందల మంది ఎంతో మంది విగ్రహాల తయారీ కేంద్రాన్ని నెలకొల్పి అందులో కొంత మంది కి పని కల్పించి దానిపైన కొన్ని జీవిత లు ఆధారపడి కుటుంబ లు పోషించు కొంటున్నారు.
ఈ కోరుట్ల తయారీ కేంద్రం నుంచి చుట్టూ పక్కల గ్రామాల కే కాకుండా ఇతర ప్రాంతాలకు జిల్లాలకు కూడా మరియు మహారాష్ట్ర పరిధిలో దగ్గర లో ఉన్న ఇతర ప్రాంతాలకు కూడా ఇక్కడ నుండి భారీగా వినాయక విగ్రహాలను ట్రాక్టర్ మరియు పెద్ద ఎత్తున లారీలలో కూడా తీసుకుని వెళ్తారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. భజనలు
కృష్ణుడి పల్లకి ఊరేగింపులో వెల్లువెత్తిన భక్తజనం
కోలాటాలు, భక్తిగీతాలతో మార్మోగిన గ్రామ వీధులు

గుంతకల్ సెప్టెంబరు 11 (రిపబ్లిక్ న్యూస్)
శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల ఆశీస్సులతో గుంతకల్లు మండలం నరసాపురం గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. జన్మాష్టమి వేడుకల చివరి రోజు శుక్రవారం సాయంత్రం నిర్వహించిన శ్రీకృష్ణుడి పల్లకి ఊరేగింపు కార్యక్రమానికి గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.
జన్మాష్టమి వేడుకల్లో భాగంగా పలురోజులుగా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రత్యేక పూజలు, భజనలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం పల్లకిలో కొలువుదీర్చి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు.

భక్తులతో కళకళలాడిన గ్రామ వీధులు
శ్రీకృష్ణుడి పల్లకి ఊరేగింపు సందర్భంగా గ్రామంలోని



ప్రధాన వీధులు భక్తులతో కిక్కిరిశాయి. చిన్నారులు, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మహిళలు, యువతులు ఉత్సాహంగా కోలాటాలు ఆడుతూ భక్తిగీతాలు ఆలపించడంతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

వైభవంగా కృష్ణ పల్లకి సేవ
శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల ఆశీస్సులతో నిర్వహించిన కృష్ణ పల్లకి ఊరేగింపు కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పల్లకిని పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించి గ్రామంలో ఊరేగించారు. ఊరేగింపు మార్గంలో భక్తులు స్వామివారికి హారతులు ఇచ్చి,



పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణుడి నామస్మరణతో గ్రామ వీధులు మార్మోగాయి.

ప్రబోధ సేవా సమితి సభ్యుల భాగస్వామ్యం
జన్మాష్టమి వేడుకల్లో నరసాపురం గ్రామ ప్రజలతో పాటు ప్రబోధ సేవా సమితి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నరసాపురం శాఖ సభ్యులు వహి అర్చన, రాహుల్, చైతన్యకుమార్ తదితరుల ఆధ్వర్యంలో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులు ఐక్యంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, భజనలు, పల్లకి ఊరేగింపు వంటి కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తాయి. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు

ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు

: హైదరాబాద్‌లో 13 రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్‌లో వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో నగర ట్రాఫిక్ పోలీసులు కీలక ప్రకటన విడుదల చేశారు. ప్రసిద్ధ ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఈ నెల 12 నుంచి 24వ తేదీ వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు వెల్లడించారు. ఈ 13 రోజుల పాటు రోజూ ఉదయం 11 గంటల నుంచి భక్తుల రద్దీని బట్టి రాత్రి వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని స్పష్టం చేశారు.

ప్రధాన మళ్లింపులు ఇవే:
పోలీసులు ప్రకటన ప్రకారం, పాత సైఫాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి బడా గణేష్ వైపు వచ్చే వాహనాలను ఇక్బాల్ మినార్ మీదుగా మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ నుంచి ఐమ్యాక్స్ వైపు వెళ్లే వాహనాలు సచివాలయం ఎక్స్ రోడ్ మీదుగా ప్రయాణించాల్సి ఉంటుంది. అదేవిధంగా, నెక్లెస్ రోటరీ నుంచి మింట్ కాంపౌండ్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను సచివాలయం జంక్షన్, ఖైరతాబాద్ ఫ్లైఓవర్ మీదుగా అనుమతిస్తారు. నిరంకారి నుంచి ఖైరతాబాద్ రైల్వే గేట్ వైపు వచ్చే వాహనాలను పాత సైఫాబాద్ పీఎస్ జంక్షన్ మీదుగా మళ్లిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నంద్యాల జిల్లా

కలెక్టర్‌కు ముఖ్యమంత్రి ప్రశంసలు





ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్న కలెక్టర్ చర్యలు అభినందనీయం

సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు జిల్లా కేంద్రంలో ఉచిత భోజన సదుపాయం

ప్లాస్టిక్ రహిత విధానంలో స్టీల్ ప్లేట్లు, గ్లాసుల వినియోగం

వాగులు, వంకల వద్ద 14 అదనపు కల్వర్టులు/వంతెనలకు మంజూరు కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో, సెప్టెంబరు 11 (రిపబ్లిక్ న్యూస్)
ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులపై అధికారులు వేగంగా స్పందిస్తూ, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపడుతున్న నంద్యాల జిల్లా యంత్రాంగం పనితీరును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయి పరిశీలనకు ప్రాధాన్యతనిస్తూ, వినూత్న విధానాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారిని ముఖ్యమంత్రి అభినందించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం 5వ బ్లాక్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన 8వ కలెక్టర్ల సదస్సు రెండో రోజు సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణకు చేపడుతున్న చర్యలు, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలను కలెక్టర్ ముఖ్యమంత్రికి నివేదించారు.

వాగులు, వంకల వద్ద 14 అదనపు కల్వర్టులు/వంతెనలకు మంజూరు

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ఆళ్లగడ్డ మండలం జంబులదిన్నె గ్రామ ప్రజలు వాగు దాటి స్మశాన వాటికకు చేరుకునేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయగా, క్షేత్రస్థాయిలో పరిశీలించి కల్వర్టు నిర్మాణానికి మంజూరు చేసి పూర్తి చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఇదే విధంగా జిల్లాలో ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న వాగులు, వంకలను గుర్తించి అభివృద్ధి చేయడంతో పాటు అదనంగా 14 కల్వర్టులు/వంతెనల నిర్మాణానికి మంజూరు ఇచ్చినట్లు తెలిపారు. మంజూరైన పనుల్లో దాదాపు అన్ని పనులు పూర్తయ్యే దశకు చేరుకున్నాయని కలెక్టర్ సీఎంకు నివేదించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను కేవలం పరిష్కరించడమే కాకుండా, సమస్యకు మూలకారణాన్ని గుర్తించి శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపడుతున్నారని ముఖ్యమంత్రికి కలెక్టర్ వివరించారు.


సుదూర ప్రాంతాల ప్రజలకు ఉచిత భోజన సదుపాయం

శ్రీశైలం, పాణ్యం, ఆత్మకూరు, నంద్యాల తదితర సుదూర ప్రాంతాల నుంచి సుమారు 400 మంది ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి రావడానికి రెండు నుంచి మూడు గంటల సమయం పడుతున్న నేపథ్యంలో, జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలకు భోజనం విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉచిత భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. ప్రజలకు భోజనం అందించడంతో పాటు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. డిస్పోజబుల్ ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులకు బదులుగా స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులను వినియోగిస్తూ ప్లాస్టిక్ రహిత విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు సౌకర్యవంతంగా కూర్చుని భోజనం చేసేలా తగిన ఏర్పాట్లు చేసినట్లు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అధికారుల స్పందన, గ్రీవెన్స్ నిర్వహణ విధానం, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్న జిల్లా యంత్రాంగం పనితీరును ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు.

భక్తి.. దాతృత్వంలో ఆలూరు దంపతులు

ఇస్కాన్ ఆలయానికి రూ.5 లక్షలు -సాయిబాబా ఆలయానికి రూ.లక్ష విరాళం

ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అండగా నిలుస్తామని వెల్లడి



అనంతపురం సెప్టెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్):
భక్తితో పాటు దాతృత్వాన్ని చాటుకుంటూ ఆలూరు దంపతులు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమవంతు సహకారం అందించారు. శింగనమల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి దంపతులు సోములదొడ్డి సమీపంలోని ఇస్కాన్ ఆలయానికి రూ.5 లక్షలు, అనంతపురం నగరంలోని రెండో రోడ్డులో ఉన్న సాయిబాబా ఆలయానికి రూ.లక్ష విరాళంగా అందించారు. ఈ సందర్భంగా సోములదొడ్డి వద్ద ఉన్న ఇస్కాన్ ఆలయాన్ని సందర్శించిన ఆలూరు దంపతులు శ్రీకృష్ణుడు, రాధారాణిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఆలూరు దంపతులు పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధికి అందిస్తున్న ఆర్థిక సహకారం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు.ఆలయాలను సందర్శించిన సందర్భంగా ఆలూరు దంపతులకు నిర్వాహకులు స్వాగతం పలికారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకరించడం ఎంతో సంతోషంగా ఉందని జొన్నలగడ్డ దంపతులు తెలిపారు. భక్తి సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహకారం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షేమ పథకాలు సకాలంలో అందాలి

సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.వెంకటరమణ -సంఘాన్ని మరింత బలోపేతం చెయ్యాలి



అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్):
ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో వయోవృద్ధులకు అందాలని సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.వెంకటరమణ అన్నారు. వయోవృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించేందుకు వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 13న సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు తెలిపారు. ఆదివారం స్థానిక రాజ్యలక్ష్మమ్మ ఆధ్యాత్మిక ఆశ్రమంలో నిర్వహించనున్న సమావేశానికి వయోవృద్ధులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను తెలియజేయాలని కోరారు. సమావేశానికి సంబంధించిన ఆహ్వాన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర సలహాదారు దాసరి గోవిందరాజులు, ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెద్దనగౌడ్ మాట్లాడుతూ వయోవృద్ధులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పింఛన్లు, ఆరోగ్య సేవలు, వృద్ధాప్య భద్రత, రవాణా సౌకర్యాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యం, వారికి అందాల్సిన సౌకర్యాల అమలులో ఉన్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్ణయాలు తీసుకుంటామన్నారు.వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పథకాలు, సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం, వ్యక్తిగతంగా ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లడం, సంఘాన్ని మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై కార్యాచరణ రూపొందించ నున్నట్లు పేర్కొన్నారు. వయోవృద్ధులు తమకు ఎదురవుతున్న వ్యక్తిగత, సామాజిక, ఆర్థిక, ఆరోగ్య పరమైన సమస్యలను సమావేశంలో నేరుగా వివరించి, పరిష్కారానికి సూచనలు అందించాలని సంఘం నాయకులు కోరారు.కార్యక్రమంలో కె.సత్యనారాయణ, డి.ప్రభాకర్, ఎస్.బాబ్‌జాన్, తెలుగు వెలుగు టి.వి.రెడ్డి, ఎస్.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు కలెక్టర్‌కు సీఎం చంద్రబాబు ప్రశంసలు

1.98 లక్షల ఎకరాల్లో పీఎండీఎస్ సాగు అమలు.. తక్కువ వర్షపాతం ప్రాంతాల్లో విస్తరించాలని సూచన



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 11)
అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న జిల్లా కలెక్టర్ల సమావేశంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరికి ప్రత్యేక ప్రశంసలు లభించాయి. ఆయా జిల్లాల్లో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలపై జరిగిన చర్చలో కర్నూలు జిల్లాలో అమలు చేస్తున్న పీఎండీఎస్ సాగు విధానం, దాని ద్వారా సాధించిన ఫలితాలను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కలెక్టర్‌ను ప్రత్యేకంగా అభినందించారు.
కర్నూలు జిల్లాలో 1.27 లక్షల హెక్టార్లలో పీఎండీఎస్ సాగు లక్ష్యంగా ఉండగా, అదనంగా మరో లక్ష ఎకరాల్లో ఈ విధానాన్ని విస్తరించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 1.98 లక్షల ఎకరాల్లో పీఎండీఎస్ సాగు విధానాన్ని అమలు చేసినట్లు వివరించారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 55 వేల ఎకరాలు, ఉద్యాన శాఖ ద్వారా 38 వేల ఎకరాలు, ఖాళీ భూముల్లో 5 వేల ఎకరాలు, ట్యాంక్‌బెడ్లలో మరో 5 వేల ఎకరాల్లో పశుగ్రాసం సాగును ఈ విధానం ద్వారా చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు.

నేల సారాన్ని పెంచే విధానం

పీఎండీఎస్ సాగు విధానం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ విధానంలో సాగు చేయడం ద్వారా ప్రధాన పంటకు అవసరమైన సూక్ష్మ, స్థూల పోషకాలు అందుబాటులోకి వచ్చి మొక్కల వేర్లు వాటిని సులభంగా గ్రహించే అవకాశం ఉంటుందన్నారు.నేల గుల్లబారి వానపాముల సంఖ్య పెరుగుతుందని, నేలలో నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం మెరుగుపడుతుందని తెలిపారు. బహుళ పంటల సాగు ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని, నేల కోతను అరికట్టడంతో పాటు జీవ వైవిధ్యం పెరుగుతుందని వివరించారు.
అదేవిధంగా రసాయనిక ఎరువుల వినియోగం తగ్గడం, ప్రధాన పంటలో కలుపు, చీడపీడలు, తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం పెరగడం, దిగుబడులు మెరుగుపడటం వంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. పీఎండీఎస్ సాగు చేపట్టిన భూముల్లో నేల ఉష్ణోగ్రత కూడా గణనీయంగా తగ్గినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.
బీజామృతంతో విత్తన శుద్ధి చేసి నవధాన్యాలను సాగు చేయడం ద్వారా రైతులకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతున్నాయని వివరించారు.

రైతుల విజయగాథల ప్రదర్శన

పీఎండీఎస్ సాగు విధానం ద్వారా జిల్లాలో రైతులు సాధించిన విజయాలను కలెక్టర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో ప్రదర్శించారు.



గూడూరు మండలానికి చెందిన రైతు జి. శేఖర్ తన 2.2 ఎకరాల మెట్ట భూమిలో పీఎండీఎస్ విధానంలో పంటలు సాగు చేసి, తక్కువ పెట్టుబడితో రూ.97 వేల నికర ఆదాయాన్ని సాధించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విధానం ద్వారా ఆయన తోటి రైతులకు ఆదర్శంగా నిలిచారని వివరించారు.అలాగే దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన రైతు రంగస్వామి ఒక ఎకరం సాగునీటి భూమిలో పీఎండీఎస్ విధానంలో వివిధ రకాల పంటలు సాగు చేసి, అన్ని ఖర్చులు పోను రూ.1.37 లక్షల ఆదాయాన్ని పొందినట్లు కలెక్టర్ వివరించారు.
కర్నూలు జిల్లాలో అమలు చేస్తున్న పీఎండీఎస్ సాగు విధానం బాగుందని సీఎం చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. ముఖ్యంగా తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రాంతాల్లో ఈ విధానాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.

వినాయక నిమజ్జనానికి ప్రత్యామ్నాయ ప్రణాళికలు

వర్షాలు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ఏర్పాట్లు: జేసీ నూరుల్ ఖమర్

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 11)
వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు ప్రధాన ప్రణాళికతో పాటు ప్రత్యామ్నాయ ప్రణాళికలను కూడా ముందుగానే సిద్ధం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. వర్షపాతం, నీటి లభ్యత తదితర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.
కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో గణేష్ చతుర్థి ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో వినాయక నిమజ్జన నిర్వహణపై జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీ కెనాల్‌కు అవసరమైన నీటిని తీసుకురావడానికి ఉన్న అన్ని అవకాశాలను మరోసారి సమగ్రంగా పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కర్నూలు నగరంలో నిమజ్జనాన్ని సురక్షితంగా నిర్వహించేందుకు కేసీ కెనాల్‌తో పాటు ప్రత్యామ్నాయ ప్రాంతాలైన నన్నూరు, తడకనపల్లె, ఉల్లిందకొండ వద్ద గుర్తించిన ఘాట్లలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.నిమజ్జన ప్రదేశాలు, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు, నిరంతర విద్యుత్ సరఫరాకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట జనరేటర్లను అందుబాటులో ఉంచాలన్నారు. పరిస్థితులకు అనుగుణంగా క్రేన్లు, ఇతర వనరులను సిద్ధంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు.నీటి ప్రవాహ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ శిక్షణ పొందిన ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని,





అగ్నిమాపక శాఖ సిబ్బందిని రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అత్యవసర వైద్య సేవల కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో అదనపు వైద్య సిబ్బంది, అంబులెన్సులు, మందులు, ప్రథమ చికిత్స సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు.
వినాయక నిమజ్జన ఊరేగింపుల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన మేరకు బస్సు రూట్లను మళ్లించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ప్రతి శాఖ తన పరిధిలో చేపట్టాల్సిన చర్యలను స్పష్టంగా నిర్ధారించుకుని, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనులను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశించారు.
సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజన్ బాబు, మత్స్యశాఖ డీడీ రంగనాథ్ బాబు, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, డీఎంహెచ్‌వో డా. కామేశ్వర ప్రసాద్, కర్నూలు రాఘవేంద్ర, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com